
# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం వార్త



సోమవారం 26, ఫిబ్రవరి 2024 16 పేజీలు

## భద్రాద్రి రామయ్య సేవలో ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణుదేవ్‌సాయి

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త : భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని దర్శించుకున్నారు. దేవస్థానం ఆవరణం వద్దకు చేరుకున్న ముఖ్యమంత్రి విష్ణుదేవ్‌సాయికు దేవస్థాన

8వ పేజీలో...



### సింగరేణిలో 80శాతం ఉద్యోగాల్లో స్థానికులకే..

# పెద్దపీట

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

- రాష్ట్రంలో ప్రతీ బొగ్గుగని సింగరేణికే చెందుతుంది
- నేటి నుంచి కార్మికులకు రూ. కోటి బీమా
- డ్వాక్రా మహిళలకు త్వరలో వడ్డీలేని రుణాలు
- చేవెళ్ల సభ సాక్షిగా రెండు గ్యారెంటీల అమలు
- బొగ్గు ఉత్పత్తిని 67 మిలియన్‌ల నుండి 100 మిలియన్ టన్నులకు పెంచుతాం
- సింగరేణి ఉద్యోగుల సంఖ్య తగ్గడానికి బీఆర్ఎస్సే కారణం
- సింగరేణి కార్మికులకు గొప్ప కానుక
- -10.5 మెగావాట్ల సోలార్ ప్లాంట్‌ను ప్రారంభించిన డిప్యూటీ సీఎం

కొత్తగూడెం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త : ఇందిరమ్మ రాజ్యంలో సింగరేణి కార్మికులకు కోటి రూపాయల ప్రమాద బీమా సౌకర్యం పథకాన్ని గొప్ప కానుకగా అందిస్తున్నామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిలెడ్ తెలంగాణ రాష్ట్రానికి తలమానిక ప్రభుత్వ రంగ సంస్థ సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌ను అభివృద్ధి బాటలో నడిపిస్తున్న కార్మికులకు అభినందనలు తెలిపారు. సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ లాభాల పంటను తప్పనిసరిగా కార్మికులకు పంచుతామని అన్నారు. సింగరేణి సంస్థ అభివృద్ధిని, కార్మికుల సంక్షేమాన్ని గత 10 సంవత్సరాలుగా విస్మరించిన గత బీఆర్ఎస్ ప్రభుత్వం, సింగరేణి సంస్థలో ఉద్యోగులు తగ్గడానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వం అనుసరించిన విధానాలే కారణమన్నారు. సంక్షేమ రాజ్యంలో పుట్టిన ప్రతి బిడ్డకు ఉద్యోగ అవకాశాలు, జీవన పరిస్థితులు మెరుగవ్వడానికి కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలదేనని అన్నారు. ఇందిరామ్మ రాజ్యంలో

2వ పేజీలో...



8 లో..

# మళ్ళీ మోడీనే ప్రధాని...!

- -గిరిజన బిడ్డలను ముఖ్యమంత్రి, రాష్ట్రపతిలను చేసిన ఘనత బీజేపీదే
- -తెలంగాణలో 17 ఎంపీ స్థానాలు బీజేపీవే
- -ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర ముఖ్యమంత్రి విష్ణుదేవ్‌సాయి

భద్రాచలం, ప్రభాతవార్త : రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో దేశవ్యాప్తంగా బీజేపీ గెలుపు తథ్యమని మళ్ళీ ప్రధానిగా నరేంద్రమోడీ ఉంటారని ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర ముఖ్యమంత్రి విష్ణుదేవ్‌సాయి ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. భద్రాచలంలో ఆదివారం నిర్వహించిన బీజేపీ విజయసం కల్పయాత్రలో భాగంగా జరిగిన సభలో ఆయన మాట్లాడారు.

# గిరి గిరి దందా!

## బందన్ తరహాలో ప్రయివేటు దోపిడీ

- నిలువుదోపిడీ చేస్తున్న ఆంధ్ర వ్యాపారులు
- లబోదిబోమంటున్న మహిళలు
- పట్టించుకోని అధికారుల విభాగం



2వ పేజీలో...

ఇల్లెందు, ప్రభాతవార్త: ఆశచూపుతున్నరు. ఆశరేపుతున్నరు. నిరుపేద మహిళలను ఎంచుకుంటున్నారు. గిరి గిరి కావాలా అంటూ ఆంధ్రా నుంచి వచ్చిన ప్రయివేటు వ్యక్తులు వీధి వీధి వాడ వాడ తిరుగుతున్నరు. అవసరానికి నిమిత్తం రూ.5వేలు తీసుకుంటే ముందుగానే రూ.5వందలు కట్‌చేసుకుని రూ.4500 చేతులో పెడుతున్నారు. వారానికి రూ.300 ఇవ్వాలంటూ 21వారం షరతులు పెడుతున్నారు. ఈ లెక్క చూస్తె ఒకొక్క నిరుపేద మహిళ 21వారాలల్లో రూ.1800 నష్టపోవాల్సి వస్తుంది. ఇంత తతంగం జరుగుతున్నా పట్టించుకునే వారే లేరు.

## తెలంగాణలోని 17 స్థానాల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయం

- -ఖమ్మం ఎంపీ స్థానం నాకే కేటాయిస్తారు
- -బీజేపీతో బీఆర్ఎస్ లోపాయి కారి పొత్తు
- -టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కుసుమ కుమార్

ఖమ్మం ప్రభాతవార్త, ప్రత్యేక ప్రతినిధి: వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలోని 17 పార్లమెంటు స్థానాల్లోనూ కాంగ్రెస్ పార్టీ జయకేతనం ఎగురవేస్తుందని



2వ పేజీలో...

## ఛత్తీస్‌గఢ్ కాంకేర్‌లో ఎదురుకాల్పులు

- -ముగ్గురు మావోయిస్టులు మృతి

చర్ల,ఫిబ్రవరి25, ప్రభాతవార్త: ఛత్తీస్‌గఢ్‌లో కాంకేర్ జిల్లా కోయలిబెడ అటవీ ప్రాంతంలో ఆదివారం మావోయిస్టులకు పోలీసు బలగాల మధ్య ఎదురుకాల్పులు



2వ పేజీలో...

# సింగరేణిలో 80శాతం ఉద్యోగాల్లో స్థానికులకే పెద్దపీట

(మొదటి పేజీ తరువాయి..)

ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ప్రతి బిడ్డకు ఉద్యోగం కల్పించే బాధ్యతతో పనిచేస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, సింగరేణి సంస్థలో కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ద్వారా జరుగుతున్న శ్రమ దోపిడి నివారించాలని, స్థానికులకే 80 శాతం ఉద్యోగాలు ఇవ్వాలని కోరుతున్న కార్మిక సంఘాల నాయకులు, స్థానిక ఎమ్మెల్యే అభిప్రాయాలతో ఏకీభవిస్తున్నానని అన్నారు. సింగరేణి సంస్థలో ఇక ముందు శ్రమ దోపిడిని ఉపేక్షించడం జరగదని, గత 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం మినిమం వేజెస్‌పై ఎలాంటి సమీక్షలు చేయకపోవడం వల్ల కార్మికులు తీవ్రంగా నష్టపోయారని, సీఎల్పీ లీడర్‌గా నేను అనేక మార్లు అసెంబ్లీలో ఈ విషయం ప్రస్తావించినప్పటికి గత బీఆర్ఎస్ ప్రభుత్వం పెడచెవిన పెట్టిన ఫలితంగా కార్మికులకు తీవ్రంగా నష్టం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మినిమం వేజెస్‌పై రివ్యూ మొదలుపెట్టాం, సీఎల్పీ లీడర్‌గా ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు పాదయాత్ర చేసిన సందర్భంగా అనేక బొగ్గు బావులను సందర్శించినప్పుడు సింగరేణి సంస్థలో పనిచేసే రెగ్యులర్ కార్మికుడు వాచ్‌మెన్ రూ46వేలు వేతనం పొందుతుండగా, ప్రైవేట్ ఏజెన్సీలో పనిచేసే ఔట్‌సోర్సింగ్ కార్మికుడు రూ.11,500 మాత్రమే వేతనం పొందుతున్నట్లు తెలిపారు. మధ్య దళారుల దోపిడి వల్ల కార్మికులు నష్టపోతున్నారని, ఆ సందర్భంగా గ్రహించానని, ఇకముందు ప్రభుత్వం తీసుకుని ప్రతి నిర్ణయంలో ఈ విషయాలను పరిగణలోకి కార్మికులకు నష్టం రాకుండా చూస్తానని అన్నారు. పునరుత్పాదక విద్యుత్ తయారీపై కొత్త పాలసీ తయారు చేయాలని ఇప్పటికే సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చామని, త్వరలోనే నూతన పాలసీని ప్రకటిస్తామని వెల్లడిస్తున్నామని, సింగరేణి సంస్థలోని ఓపెన్ కాస్ట్ ప్రాంతాల్లో ఉన్న జలాశయాల్లో ఫ్లోటింగ్ సోలార్, ఓబీలపై సౌర విద్యుత్ ఉత్పత్తికి చర్యలు తీసుకుంటున్నాం, పంప్డ్ స్టోరేజ్ విద్యుత్ ఉత్పత్తికి పెద్ద ఎత్తున సింగరేణి సంస్థ కాలరీస్ లిమిటెడ్ తయారు చేసిన ప్రణాళికల వల్ల సంస్థకు అదనపు ఆదాయం రావడంతో పాటు ఆ సంస్థ కొత్త వరవడిలోకి దూసుకెళ్తుందని పేర్కొన్నారు. భారీ, మధ్యాతరహార సాగునీటి ప్రజాఎక్టు, మెయిన్ కెనాల్స్ బండ్స్‌పై సౌర విద్యుత్ ఉత్పత్తికి ప్రణాళికలు ఈ ప్రభుత్వం తయారు చేస్తుందని, ఎస్ఆర్ఎస్పీ నాగార్జునసాగర్, శ్రీశైలం జలశయాల్లో ఫంప్డ్ స్టోరేజ్ పవర్ ప్లాంట్ ఏర్పాటుకు ప్రత్యేక ఫోకస్ పెట్టామని అన్నారు. అనంతరం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ .. ప్రపంచం మొత్తం విద్యుత్ రంగంపై ఆధారపడిందని, విద్యుత్ ఉత్పత్తికి ప్రత్యామ్నాయంగా ఉన్నటువంటి ప్రకృతి ప్రసాదించే సౌరశక్తి ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేయడం ద్వారా కాలుష్య నివారణ ఉంటుందని ఆయన తెలిపారు. వ్యవసాయానికి ప్రభుత్వం ఇచ్చేటటువంటి ఉచిత విద్యుత్‌ను మొత్తం రూ.30లక్షల పంపుసెట్లు ఉన్నాయని, వాటికి సోలార్ ప్లేట్లు అమర్చుట ద్వారా రైతులకు ఉచిత విద్యుత్ ప్రకృతి ద్వారా అందుతుందని, ప్రభుత్వానికి ఆదాయం మిగులుతుందని, ఆ ఆదాయానికి విద్య, వైద్యం సంక్షేమానికి ఉపయోగించడం వల్ల రాష్ట్ర అభివద్ధికి దోహదపడుతుందని ఆయన తెలిపారు. దీనిపై దృష్టి సారించాల్సిందిగా ఉపముఖ్యమంత్రిని కోరారు.

**విద్యుత్ ఉత్పత్తికి ప్రత్యామ్నాయంగా సౌరశక్తి**

అనంతరం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రపంచం మొత్తం విద్యుత్ రంగం పైన ఆధారపడిందని. విద్యుత్ ఉత్పత్తికి ప్రత్యామ్నాయంగా ఉన్నటువంటి ప్రకృతి ప్రసాదించే సౌరశక్తి ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేయడం ద్వారా కాలుష్య నివారణ ఉంటుందని ఆయన తెలిపారు. వ్యవసాయానికి ప్రభుత్వం ఇచ్చేటువంటి ఉచిత విద్యుత్ ని మొత్తం 30 లక్షల పంపుసెట్లు ఉన్నాయని వాటికి సోలార్ ప్లేట్లు అమర్చుట ద్వారా రైతులకు ఉచిత విద్యుత్తు ప్రకృతి ద్వారా అందుతుందని ప్రభుత్వానికి ఆదాయం మిగులుతుందని ఆ ఆదాయాన్ని విద్య వైద్యం సంక్షేమానికి ఉపయోగించుడి వల్ల రాష్ట్ర అభివృద్ధికి దోహదపడుతుందని ఆయన తెలిపారు. దీనిపై దృష్టి సారించాల్సిందిగా ఉప ముఖ్యమంత్రిని కోరారు.

అదేవిధంగా చైర్మన్, ఎండీ ఎన్.బలరామ్ మాట్లాడుతూ ... 134 సంవత్సరాల క్రితం మన భద్రాద్రి జిల్లాలోని బొగ్గుట్టగా పిలవబడే ఇల్లందు ప్రాంతంలో మొదలైన సింగరేణి ప్రగతి ప్రస్థానం అప్రతిహతంగా కొనసాగుతుందని, తెలంగాణ కోట్లాది మంది జీవితాల్లో వెలుగులు నింపుతోందని, సింగరేణి తల్లి చల్లని చూపుతో కుగ్రామాలుగా ఉన్న కార్మిక క్షేత్రాలు నేడు పట్టనాలు, మున్సిపాలిటీలుగా, జిల్లా కేంద్రాలుగా, నగరాలుగా అభివృద్ధి చెందాయని అన్నారు. సింగరేణి ఉత్పత్తి చేసి సరఫరా చేస్తున్న బొగ్గుతో దేశంలోని థర్మల్ విద్యుత్ కేంద్రాలతో పాటు సిమెంట్, స్పాంజ్ ఐరన్, హెవీ వాటర్ ప్లాంట్, సిరామిక్స్, ఫార్మా తదితర 2వేల కంపెనీల మనుగడ కోసం అక్కడ పనిచేస్తున్న లక్షాలాది మంది ఉపాధికి బాటలు వేస్తోందని చెప్పారు. సింగరేణి అంటే బొగ్గు ఉత్పత్తి చేసే కంపెనీగా చాలా ఏళ్లుగా గుర్తింపు ఉందని, కానీ నేడు మనం చేపట్టిన వ్యాపార విస్తరణ చర్యలతో సింగరేణి కాలరీస్ అంటే థర్మల్ విద్యుత్ రంగంలోనూ, సోలార్ విద్యుత్, ఫ్లోటింగ్ సోలార్ విద్యుత్ ఉత్పత్తిలోనూ తనదైన మార్కును చాటుతోంది. దేశంలోని బొగ్గు సంస్థల్లో థర్మల్, సోలార్ విద్యుత్ ఉత్పత్తి రంగంలోకి అడుగు పెట్టిన తొలి బొగ్గు కంపెనీగా గుర్తింపు పొందింది. రాష్ట్ర ఇంధన అవసరాలను తీర్చడంలో సింగరేణి థర్మల్ ప్రాజెక్టు ఎప్పుడూ ముందు వరుసలో ఉంటుందని తెలియజేస్తున్నాను. దాదాపు రాష్ట్ర విద్యుత్ వినియోగంలో 12 శాతం సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం ద్వారా ఉత్పత్తి చేస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం ద్వారా 65 వేల మిలియన్ యూనిట్ల ఉత్పత్తి చేసి రాష్ట్ర ఇంధన అవసరాలకు తనవంతు తోడ్పాటును అందించాం. సింగరేణి థర్మల్ కేంద్రం పనితీరును గుర్తించి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు సింగరేణిపై నిర్వహించిన తొలి సమీక్ష సమావేశంలోనే మరో 800 మెగా వాట్ల ప్లాంటును కూడా ఏర్పాటు చేయాలని ఆదేశించడం జరిగిందని, ఇందుకు అనుగుణంగా ప్లాంట్ ఏర్పాటుకు టెండర్ ప్రక్రియను ప్రారంభించడం జరిగింది. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఆశయాలకు అనుగుణం సాంప్రదాయేతర ఇంధన వనరులను ప్రోత్సహించాలన్న లక్ష్యంతో సోలార్ రంగంలోకి అడుగుపెట్టి విజయవంతంగా ప్లాంట్లను నిర్వహించడం జరుగుతోందని, ఇప్పటివరకు కంపెనీ వ్యాప్తంగా 8 ఏరియాల్లో ఉన్న ఖాళీ స్థలాలు, ఓబీ డంపులపై 224 మెగావాట్ల ప్లాంట్లను ప్రారం బించిన విషయాన్ని ఈమ దృష్టికి తీసుకొస్తున్నామని అన్నారు. అలాగే సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ప్రాంగణంలోని జలాశయం నీళ్లపై ఏర్పాటు చేసి 5 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ఇందులో ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం శాసనసభ్యుడు కూనంనేని సాంబశివరావు, ఇల్లందు శాసనసభ్యుడు కోరం కనకయ్య, అశ్వారావుపేట శాసనసభ్యుడు జారే ఆదినారాయణ, పినపాక శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లు, వైరా శాసనసభ్యుడు రామదాసు నాయక్, సత్తిపల్లి శాసనసభ్యురాలు మట్ట రాగమై, జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల, సింగరేణి సీఎండి బలరాంనాయక్, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, ఏఐటీయూసీ ఐఎన్‌టీయూసీ నాయకులు, ప్రజాప్రతి నిదులు, సింగరేణి డైరెక్టర్‌లు, ఉద్యోగులు, పాల్గొన్నారు.

# గిరి గిరి దందా!

ఇల్లెందు మారుమూల ఏజెన్సీ ప్రాంతం. అత్యధికంగా నిరుపేదలే ఉంటారు. సాదా సీదాగా మధ్యతరగతి వాళ్లు జీవనం సాగిస్తున్నారు. ఇల్లెందు పట్టణంతో పాటు మండల పరిసర ప్రాంతాల ప్రజలంతా రోజువారీ కూలిజీవనమే. అలాంటి వారిని ఆసరా చేసుకుని ప్రయివేటు వ్యక్తులు గిరి గిరి, ప్రయివేటు లోన్లతో వారిని సతమతం చేస్తున్నారు. అవసరానికి రూపాయి లేని నిరుపేదలు తప్పని పరిస్థితుల్లో రూ.5వేలకు లోన్ తీసుకుని వారానికి రూ.3వందల చొప్పున చెల్లిస్తున్నారు. అందులో ఇచ్చిన వ్యక్తి రూ.500 ముందుగానే కట్ చేసుకుని మరీ ఇస్తున్నారు. అంటే ఈ విధంగా ఎంతమంది నష్టపోతున్నారు. ఒక్కొక్కరు 21 వారాలకు రూ.1800 వడ్డీ చొప్పున ఇలా వంద మంది ఇస్తే 21 వారాలకు రూ. లక్షా ఎనభైవేలు చెల్లించాల్సి ఉంటుంది. వంద మంది కాదు వేల మంది ఇలాంటి లోన్లు తీసుకుని ఇబ్బందులకు గురవుతున్నారు. ఇదిలా ఉంటే వారానికి రూ.3వందలు చెల్లించకుంటే అదనపు రుసుం కింద రూ.50 నుంచి 100వరకు వసూళ్లకు పాల్పడుతున్నారు. ఇది కేవలం ఇల్లెందుకే పరిమితం కాదు. ఇల్లెందు చుట్టుపక్కల ఉన్న మండలాలన్నింటికి ఈ వ్యాపారాన్ని విస్తరిస్తున్నారు. తెలియకుండా జరుగుతున్న ఈ దందాలో ప్రయివేటు వ్యక్తులు రూ.కోట్లు సంపాదిస్తున్నారు. ఇదంతా ఆంధ్రావాళ్లు ఇల్లెందుతో పాటు చుట్టుపక్కల మండలాల్లో ఇల్లును అద్దెకు తీసుకుని దందా కొనసాగిస్తున్నారు. ఒకొక్కరు రెండు మూడు గ్రామాలను ఎంచుకుంటున్నారు. ఇల్లెందు పట్టణానికి వస్తే డ్వాక్రా, మెప్మా మహిళలకు ఎరవేసినప్పటికీ వారు పట్టించుకోనట్లు తెలుస్తుంది. ఐదే నిరుపేదలే ధ్యేయంగా ఎంచుకుని ఆధార్, బ్యాంకు ఎకౌంట్ జిరాక్స్ కాపీలను తీసుకుంటున్నారు. ఎనకాముందైతే వారి ఎకౌంట్‌లను సీజ్ చేసేవిధంగా ఏర్పాట్లను చేస్తున్నారు. వచ్చే ప్రయివేటు వ్యక్తులంతా కొన్ని ఏరియాలను పంచుకుని వ్యాపారం చేస్తున్నారు. ఒక్క రూ.5వేలు 21వారాలు కడితే ఆ తర్వాత రూ.10వేలు సంసిద్ధత వ్యక్తం చేస్తున్నారు. అదికూడా పూర్తిచేస్తే రూ.15 నుంచి రూ.20వేలు ఆపై ఇవ్వడానికి సిద్ధమవుతున్నారు. ఒక వేళ వారి ఎకౌంట్లో ఏమైనా ఎమౌంట్ పడితే వీరికి తెలియకుండానే డ్రాచేసుకునే విధంగా రూపకల్పన చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇటీవల ఇల్లెందు మండలం ఇందిరా నగర్ గ్రామంలో చోటుచేసుకుంది కొంత మంది మహిళల పేరిట రూ.15వేల చొప్పున రుణం ఇచ్చారు. మహిళలకు తెలియకుండానే వారి పేరుమీద బ్యాంకు ఎకౌంట్‌లను తెరిచారు.

వారి ఎకౌంట్లలో రూ.30లక్షల వరకు జమాచేయడం జరిగింది. ఈ విషయం బ్యాంకు అధికారుల ద్వారా తెలుసుకున్న మహిళలు ఖంగుతిన్నారు.

దీంతో స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సైతం కోసు నమోదు కావడం విశేషం. స్పందించిన అధికారులు ఆకౌంట్లను హోల్డ్‌లో పెట్టారు. ఈ పరిస్థితిని బట్టి చూస్తే నల్లధనాన్ని నిరుపేదలను ఆసరా చేసుకుని వారి అకౌంట్లలో వేస్తున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికైనా సంబందిత అధికారులు ప్రత్యేక నిఘా పెట్టి ప్రయివేటు వ్యక్తుల గుట్టు రట్టు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. లేకపోతే ఎటువంటి విద్యార్హతలేని మహిళలు వీరి మోసాలకు బలికావాల్సి వస్తుంది.

# ఛత్తీస్‌గఢ్‌లోని కాంకేర్‌లో ఎదురుకాల్పులు

(మొదటి పేజీ తరువాయి..)

జరిగాయి. ఈ ఎదురుకాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు మృతి చెందారు. కోయలిబెడ అటవి ప్రాంతంలో మావోయిస్టులు సమావేశం అయ్యారని ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టిన భద్రతా బలగాల రాకను గమనించిన మావోలు వారిపై కాల్పులు జరిపారు. ప్రతిగా భద్రతా బలగాలు ఎదురుకాల్పులకు దిగారు. ఇరువురి మధ్య కొద్దిసేపు పరస్పర కాల్పులు జరిగాయి. కాల్పుల అనంతరం ఆ ప్రాంతాన్ని పరిశీలించిన బలగాలకు ముగ్గురు మావోయిస్టు మృతదేహాలు లభ్యం అయ్యాయి. మృతదేహాలను స్వాధీనం చేసుకున్న బలగాలు పారిపోయిన మావోల కోసం గాలింపు చర్యలు జరుపుతున్నారు. ఎన్ కౌంటర్ విషయాన్ని కాంకేర్ ఎస్పీ కళ్యాణ్ అలెసెల ధృవీకరించారు.

# తెలంగాణలోని 17 స్థానాల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయం

(మొదటి పేజీ తరువాయి..)

టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కుసుమ కుమార్ అన్నారు. ఆదివారం ఆయన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. ఎన్ఎస్‌యుఐ నుంచి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా వివిధ స్థాయిల్లో నాయకుడిగా, జాతీయ స్థాయిలో పలు రాష్ట్రాల్లో ఎన్నికల ఇన్చార్జిగా, ఖమ్మం జిల్లా ఇన్చార్జిగా పనిచేసిన అనుభవం తనకు ఉందని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ జాతీయ నేత భావి ప్రధాని రాహుల్ గాంధీ చెప్పినట్లు బీఆర్ఎస్ వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీతో ప్రత్యక్షంగానో, లేకపోతే లోపాయికారి పొత్తుతోనే ఎన్నికల బరిలోకి దిగబోతుందని ఆయన చెప్పారు.

**-ఎన్నికల మేనిఫెస్టోను కాంగ్రెస్ ప్రమాణ పత్రంగా భావిస్తుంది**

ఎన్నికల మేనిఫెస్టోను కాంగ్రెస్ పార్టీ ప్రమాణ పత్రంగా భావిస్తుందని, అందులో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నూరు శాతం నెరువేరుస్తుందని ఆయన చెప్పారు. కాంగ్రెస్ అధినేత్రి, తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తమ ప్రభుత్వం నూరు శాతం అమలు చేస్తుందని అన్నారు. ఇప్పటికే రెండు హామీలు అమలు అవుతుండగా, ఈనెల 27 నుంచి మరో రెండు హామీలు అమల్లోకి రాబోతున్నాయని ఆయన పేర్కొన్నారు. కానీ బీజేపీ దృష్టిలో ఎన్నికల మేనిఫెస్టో అంటే ఓటర్లకు నమ్మించటానికి చెప్పే సుష్క హామీలని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలోని అంశాలను గెలిచిన తర్వాత తాము అంతగా పట్టించుకోమని, సాక్షాత్తు కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఒక సందర్భంలో చెప్పారని ఆయన గుర్తు చేశారు. ఎన్నికలకు ముందు బీజేపీ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల్లో నల్లధనాన్ని వెనక్కి తెచ్చి ప్రతి పౌరుడు ఖాతాలో 15 లక్షలు వేస్తామన్నారని, సంత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన మాటలు సుష్క వాగ్దానాలుగా మిగిలిపోయాయని ఆయన అన్నారు. కానీ కాంగ్రెస్ పార్టీ హామీ ఇస్తే అది కచ్చితంగా అమలు చేస్తుందని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ జోడో యాత్ర ప్రభావంతో కర్ణాటక రాష్ట్రంలో ఇటు తెలంగాణ రాష్ట్రంలోనూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని ఆయన అన్నారు. ఇప్పుడు రాహుల్ గాంధీ న్యాయ యాత్ర పేరుతో సుధీర్ఘమైన పాదయాత్ర చేస్తున్నారని, అది ప్రజలను ఏకోన్ముక్కులను చేసి లౌకిక పార్టీ అయినా కాంగ్రెస్ పార్టీ గెలుపు దోహదం చేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఢిల్లీ ఎర్రకోటపై ఇండియా కూటమి జెండా ఈసారి ఎగరడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

**-ప్రజలతో కలిసి పని చేసే సీఎం అధికారంలోకి వచ్చారు**

ఫామ్ హౌస్లకు ఉండి పరిపాలన చేసే సీఎం ఇంటికి వెళ్లారని ఇప్పుడు ప్రజలతో కలిసి నిత్యం ప్రజల్లో ఉండి పనిచేసే సీఎం అధికారంలోకి వచ్చారని ఆయన అన్నారు. రాష్ట్ర విభజన హామీలు అమలు కోసం గత ప్రభుత్వం పట్టుదలతో పని చేయలేదని ఆయన ఆరోపించారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అంటూ ఉద్యమించి విశాఖ ఉక్కును తెచ్చుకుంటే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఆ ప్రాంతంలో వేలాది ఉద్యోగాలు వచ్చాయన్నారు. అదేవిధంగా బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణానికి సంబంధించిన హామీ నెరవేరేలాగా పోరాడితే ఈ ప్రాంతంలో వేలాది ఉద్యోగాలు వచ్చి అభివృద్ధి జరుగుతుందని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు జిల్లాకు చెందిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్న తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ శాఖ మంత్రిగా ఉన్న పొంగులేటి శ్రీనివాసరెడ్డి వీరి ద్వారా బయ్యారం ఉక్కును సాధించుకోగలుగుతామని ఆయన అన్నారు. అదేవిధంగా జిల్లాను సస్యశ్యామలం చేసే సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును కూడా పూర్తి చేసుకుంటామని ఆయన పేర్కొన్నారు.

**-ఖమ్మం ఎంపీ టికెట్ వస్తుందని విశ్వాసం ఉంది**

వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో ఖమ్మం నుంచి ఎంపీ స్థానానికి తాను పోటీ చేసేందుకు అధిష్టానం అవకాశం కల్పిస్తుందని ఆశాభావం ఆయన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలో వివిధ స్థాయిల్లో తాను పనిచేశానని, సీనియర్ కాంగ్రెస్ నాయకుడిగా తనకు అవకాశం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా ఇన్చార్జిగా బాధ్యతలు నిర్వహించానని, విద్యార్థి దశ నుంచి ఖమ్మం నుంచి తనకు ఎంతో అనుబంధం ఉందని ఆయన అన్నారు. ఖమ్మం జిల్లాకు చెందిన జిల్లా స్థాయి నాయకుల నుంచి మండల స్థాయి నాయకుల వరకు తనతో మంచి అనుబంధం ఉందని కుసుమ కుమార్ చెప్పారు. అదేవిధంగా గతంలోనూ ఖమ్మం స్థానం నుంచి కమ్మ సామాజిక వర్గానికి కల్పించారని, ఈసారి కూడా కమ్మ సామాజిక వర్గానికి చెందిన తనకు ఖమ్మం పార్లమెంట్‌టికెట్ అధిష్టానం ఇస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. పాత్రికేయుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు ఏవి సత్యనారాయణ, మైనార్టీ సెల్ జిల్లా నాయకులు హుస్సేన్, బాలగంగాధర్ తిలక్ పాల్గొన్నారు.

# కరాటే విద్యార్థులకు బెల్ట్ గ్రేడింగ్ పరీక్ష





ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త:
నగరంలో పి వి నరసింహారావు పార్క్‌లో ఆదివారం కరాటే విద్యార్థులకు బెల్ట్ గ్రేడింగ్ పరీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జామినర్ డబ్ల్యుఎఫ్ఎస్‌కె తెలంగాణా ప్రెసిడెంట్ చంద్రశేఖర్‌రావు పాల్గొన్నారు. 60 మంది విద్యార్థులు పాల్గొన గా అందులో 30 మందికి ఎల్లో, అయిదుగురికి ఆరెంజ్, 15 మందికి బ్లూ, గ్రీన్ అయిదుగురికి,మరో అయిదుగురికి బ్రౌన్ బెల్ట్‌లు, సర్టిఫికెట్లు అందచేశారు. కరాటే మాస్టర్లు బ్లాక్‌బెల్ట్ ఏడో డాన్ , ఖమ్మం జిల్లా డబ్ల్యుఎఫ్ఎస్‌కె ప్రధాన కార్యదర్శి ఖాసిమ్ షేక్, బ్లాక్ బెల్ట్ ఐదవ డాన్ ఖమ్మం జిల్లా డబ్ల్యుఎఫ్ఎస్‌కె కోశాధికారి ఆరిఫ్ షేక్ పాల్గొన్నారు.

# వైరా లయన్స్‌క్లబ్‌కు ఎక్సలెన్సీ అవార్డు

వైరా, ఫిబ్రవరి25,ప్రభాతవార్త:
వైరా లయన్స్‌క్లబ్‌కు ఎక్సలెన్సీ అవార్డు లభించింది. గత సంవత్సరం 465 సేవా కార్యక్రమాలకు మీల్స్ ఆన్ వీల్స్ పర్మినెంట్ ప్రాజెక్టులకు ఈ అవార్డు లభించింది. జిల్లా గవర్నర్ సిహెచ్.శివప్రసాద్ గాట్ అంబాసిడర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్ తీగల మోహన్‌రావు చేతుల మీదుగా సోమవారం ఖమ్మంలో జరిగిన మూడో క్యాబినెట్ సమావేశంలో చింతోజు నాగేశ్వరరావుకు అందజేశారు. ఎక్సలెన్స్ అవార్డు అందుకోవడం పట్ల పలువురు లయన్స్‌క్లబ్ సభ్యులు అభినందనలు తెలియజేశారు. అనంతరం జిల్లా లయన్స్‌క్లబ్‌లో జరిగే సేవా కార్యక్రమాలు నిమిత్తం వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్2 నంబూరు మధు రూ.50వేలు జిల్లా గవర్నర్ సిహెచ్.వి.శివప్రసాద్‌కు మల్టిపుల్ కౌన్సిల్ చైర్‌పర్సన్ తీగల మోహన్‌రావు చేతుల మీదుగా అందజేశారు. హోటల్ కావేరిలో జరిగిన జిల్లా క్యాబినెట్ మీటింగ్ సమావేశం నందు ఆయన పాల్గొని మాట్లాడుతూ లయన్స్‌క్లబ్ వైరాలో జరిగే సేవా కార్యక్రమాలు, జిల్లాలో జరిగే సేవా కార్యక్రమాలకు తన యొక్క సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేస్తానని విడిజి2 నంబూరు మధు తెలిపారు. ఎక్సలెన్స్ అవార్డు




రావడం పట్ల ఆయన అభినందించారు. చింతోజు నాగేశ్వరరావు మాట్లాడుతూ గత సంవత్సరం క్లబ్‌లోని లయన్స్ సభ్యులందరూ నాకు అన్ని విధాలుగా సహకరించడంతో నేను అవార్డు క్లబ్ ద్వారా అందుకోవడం సంతోషకరంగా ఉందని తెలియజేశారు. పర్మినెంట్ ప్రాజెక్టులు మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమాలకు గాను ఎక్సలెన్సీ అవార్డు క్లబ్ ద్వారా అందుకున్న నాగేశ్వరరావును పలువురు అభినందనలు తెలియజేశారు. మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్ తీగల మోహన్‌రావు గాట్ అంబాసిడర్ గవర్నర్ కాపా మురళీకృష్ణ, రీజియన్ చైర్మన్ లగడపాటి ప్రభాకర్,జీఎస్టీ కోఆర్డినేటర్ వుండ్రు శ్యామ్‌బాబు, జిల్లా కమిటీ సభ్యులు వనమా విశ్వేశ్వరరావు, గజ్జల కృష్ణమూర్తి, మాదినేని సునీత, నూకల ప్రసాదరావు, క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు, సెక్రటరి అబ్బూరి రమేష్, ట్రెజరర్ చింతలపూడి వెంకటేశ్వరరావు, నూకల శ్రీనివాసరావు, మిట్టపల్లి సత్యంబాబు, వై.బుచ్చిరామారావు, కాటేపల్లి రామకృష్ణ, మిట్టపల్లి నాగేశ్వరరావు, రాయపూడి వెంకటేష్, నాళ్ళ నాగేశ్వరరావు, పులి కృష్ణార్జున్‌రావు, మాదినేని దుర్గాప్రసాద్, కొత్తా వెంకటేశ్వరరావు, వజినేపల్లి చక్రవర్తి, పెరుమాళ్ళ కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా సీతారాముల కళ్యాణం

వైరా, ఫిబ్రవరి25,ప్రభాతవార్త:
వైరా చెరువు గట్టు అలుగుల వద్ద దాసాంజనేయస్వామి నాల్గో వార్షికోత్సవం సందర్భంగా సీతారామచంద్రస్వామి వారి కళ్యాణం ఆలయ అర్చకులు ఆదిత్యశర్మ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామున 7గంటల నుండి స్వామి వారికి పంచామృతాలతో అభిషేకాలు, అష్టోత్తర పూజలు నిర్వహించారు. హనుమాన్ చాలీసా భజన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులు భక్తిశ్రద్ధలతో ఆలయంలో పూజలు నిర్వహించి కళ్యాణం



తిలకించి స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులయ్యారు. అనంతరం మధ్యాహ్నం మహా అన్నప్రసాద కార్యక్రమాన్ని వైరా శాసనసభ్యులు రాందాస్‌నాయక్ మాజీ



శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు. శ్రీసీతారామ కళ్యాణ పూజా కార్యక్రమాల్లో ఆలయ కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దాసాంజనేయస్వామి ఆలయంలో మదన్‌లాల్ పూజలు

వైరా, ఫిబ్రవరి25,ప్రభాతవార్త:
వైరా రిజర్వాయర్ అలుగు వద్ద ఉన్న దాసాంజనేయస్వామి ఆలయంలో జరిగిన కళ్యాణ కార్యక్రమంలో వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంచార్జి, మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు మదన్‌లాల్‌కు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికి పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, కౌన్సిలర్ మాదినేని సునీత, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.


## నేరాలు-దారుణాలు

### ఇల్లెందు మండలం తిలక్‌నగర్‌లో చోరీ




ఇల్లెందు రూరల్, ప్రభాతవార్త:
ఇల్లెందు మండలం తిలక్‌నగర్‌లో ఓ ఇంట్లో దొంగలు చోరీకి పాల్పడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తిలక్‌నగర్‌కు చెందిన రవి అనే వ్యక్తి మేడారం జాతరకు తిరిగి వచ్చే సరిగి ఇంటి తాళాలు పగలగొట్టి ఉన్నాయి. వెంటనే ఇల్లెందు పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసు ఇంట్లోకి వెళ్లి చూడగా బీరువా పగలగొట్టి ఉండటాన్ని గమనించారు. దీంతో రవి బీరువాలో చూడగా బీరువాలో ఉన్న 15గ్రా బంగారం, 50తులాల వెండి అపహరణకు గురైనట్లు తెలిపారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. అదే విధంగా పట్టణానికి చెందిన ఓ ప్రభుత్వ ఉద్యోగి ఇంట్లో సైతం్నట్లు తెలిపారు.

### లక్ష్మీపురం రామలింగేశ్వరస్వామి దేవాలయం అభివృద్ధికి రూ.3.20కోట్లు మంజూరు



వైరా, ఫిబ్రవరి25,ప్రభాతవార్త:
వైరా మండలంలోని స్నానాల లక్ష్మీపురం గ్రామంలోని పురాతన రామలింగేశ్వర ఆలయ అభివృద్ధికి రాష్ట్ర దేవదాయ ధర్మాదాయ శాఖ వివిధ పనులకు రూ.3.20కోట్లు మంజూరు చేసింది. ఆ మేరకు ఎండోమెంట్ కమీషనర్ హైదరాబాద్ నుండి జిల్లా కలెక్టర్ ఖమ్మం ఎండోమెంట్ కమీషనర్‌కు ఆర్‌సి నెంబర్.హెచ్2/01044/2024/31.01.2024 ఉత్తర్వులు విడుదల చేసింది. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క స్వగ్రామం స్నానాల లక్ష్మీపురంలో రానున్న మహాశివరాత్రి 5 రోజులపాటు జాతర జరగనుంది. అందుకోసం ఇప్పటికే వైరా ప్రాజెక్ట్ అలుగు వాగు పరివాహక ప్రాంతంలో మొదటి గ్రామంగా ఏటి ఒడ్డున ఉన్న రామలింగేశ్వరస్వామి దేవాలయానికి పురాతన ప్రాముఖ్యత ఉంది. ఎన్నో ఏళ్లుగా మహాశివరాత్రి జాతర జరుగుతుంది. అట్టి దేవాలయానికి ఎండోమెంట్ డిపార్ట్‌మెంట్ ఆలయం చుట్టూ ప్రహారీగోడ నిర్మాణానికి రూ.50లక్షలు, అభిషేకం మండపానికి రూ.50లక్షలు, ఆరు బయట వేదిక నిర్మాణానికి రూ.20లక్షలు, డార్మెంటరీ1కు రూ.50లక్షలు, డార్మెంటరీ2కు రూ.50లక్షలు, స్నానాల గదులు, మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.50లక్షలు, సత్రాల(విశ్రాంతి గదులు) నిర్మాణానికి రూ.50లక్షలు, మొత్తం రూ.3.20కోట్లు మంజూరు చేసింది.






# కన్నులపండువగా రామయ్య కళ్యాణం

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం కన్నులపండుగగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్త్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణీత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్చరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.





# తూకల్లో మోసలు చేస్తున్న వ్యక్తికి దేహ శుద్ధి

## కంప్యూటర్ కటతో మోసానికి పాల్పడుతున్న వ్యాపారస్తుడిని తాళ్ళతో కట్టివేసిన ఆదివాసీ రైతులు... నష్టపరిహారం చెల్లించాలని రైతులు డిమాండ్







**దుమ్ముగూడెం ప్రభాతవార్త:**

ఏజెన్సీలో అమాయక ఆదివాసీ రైతాంగాన్ని కంప్యూటర్ కటల ద్వారా మోసాలకు పాల్పడుతూ, వారి శ్రమను దోపిడీ చేస్తున్న వ్యాపారస్తులను పట్టుకోని దేహ శుద్ధి సంఘటన దుముగూడెం మండలలోని మారాయిగూడెం గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. తల్లాడ మండలానికి చెందిన ముగ్గురు వ్యక్తులు మిర్చి కోనుగోలు చేయుటకు దుమ్ముగూడెం మండలం మారాయిగూడెం గ్రామం వచ్చారు. గ్రామంలోని ఆదివాసీ రైతులు పడించిన మిర్చి పంటను కొనుగోలు చేసే క్రమంలో కంప్యూటర్ కటా ద్వారా ఎండు మిర్చిని తూకం వేసే క్రమంలో చేతిలో రిమోట్‌ను అమర్చుకోని సుమారు 10 కేజీలు అదనంగా మిర్చి తూగేలా రిమోట్ కంట్రోల్‌ను అపరేట్ చేస్తూ రైతుల కంట పడ్డారు. అనుమానం వచ్చిన రైతులు ఆ వ్యాపారస్తుడిని పట్టుకోని వేతకగా రిమోట్ బయట పడింది. దీంతో అతనికి దేహ శుద్ధి చేసి ఒక స్థంభానికి తాళ్ళతో కట్టివేసారు. మరో ఇద్దరు పరారు అయ్యారు. కంప్యూటర్ ద్వారా ఏజెన్సీలోని అమాయక రైతాంగాన్ని మోసం చేస్తూ ఆర్థిక నష్ట పరుస్తున్న తరుణంలో రైతాంగానికి నష్టపరిహారాన్ని చెల్లించాలని, పారిపోయిన మరో ఇద్దరు వచ్చే వరుకు వదిలే ప్రసక్తే లేదని పట్టుబట్టారు. ఎన్ని రోజులుగా మోసాలకు పాల్పడుతున్నారని ఆయనని వ్యాపారుస్తున్ని నిలదీశారు. కంప్యూటర్ కటా ద్వారా ఏజెన్సీలో మోసాలకు పాల్పడుతున్న వ్యాపారస్తులపై చర్యలు తీసుకోవాలని ఆదివాసీ రైతాంగం డిమాండ్ చేశారు.

# కనులపండువగా సత్యదేవుని ఊరేగింపు

**సారపాక ప్రభాతవార్త:**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రెండు అన్నవరంగా పిలువబడే సారపాక శ్రీ రమాసమేత శ్రీ సత్యనారాయణ స్వామి కళ్యాణం కనులపండువగా సాగింది. స్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం రాత్రి జరిగిన రమాసమేత సత్యనారాయణ స్వామ కళ్యాణాన్ని పినపాక శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఆదివారం స్వామి వారి ఊరేగింపును తాళ్ళగుమ్మూరు మొదలుకొని మసీదు ఏరియా సారపాక, ముత్యాలమ్మ పెట, కోయగూడెం మీదుగా సాగి స్వామివారు ఆలయం చేరుకున్నారు. వాడవాడలా స్థానిక మహిళలు భక్తిశ్రద్ధలతో స్వామివారి రథంను పవిత్ర జలాలతో శుద్ధి చేస్తూ నారికేళం సమర్పించారు. ఈ ఊరేగింపులో సారపాక కోలాట బృందంతో ప్రత్యేక కోలాట నృత్యాలు చేస్తూ చూపరులను కనువిందు చేసింది. స్థానిక ప్రముఖులు గోనె దారుగా, సుఖవాసి ప్రభాకర్, బెల్లంకొండ రామారావు, బెల్లంకొండ ప్రసాద్, పోలిన సత్యనారాయణ, వోరుగంటి సురేష్, గడ్డం సత్యనారాయణ, పాటి నారాయణ రెడ్డి, కోటా నాగిరెడ్డి, గోవర్ధన్, భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# ఈ నెల 29న ఉచిత నేత్రవైద్యశిభిరం

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం భద్రాచలం శాఖ ఆధ్వర్యంలో కూనవరం రోడ్డులో గల సంఘ భవనం నందు ఉచిత కంటి వైద్య శిబిరం ఈనెల 29న మెడివిజన్ కంటి ఆసుపత్రి హైదరాబాద్ వారిచే ఏర్పాటు చేయడం జరుగుతుందని, కావున ఈహెచ్ఎస్ కార్డు కలిగిన ప్రభుత్వ పెన్షన్ దారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సంఘ అధ్యక్షుడు జి.భూషణ్‌రావు ఒక ప్రకటనలో తెలియజేశారు. అంతేకాక ఈ శిబిరం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించబడునని, పెన్షన్ దారులు వచ్చేటప్పుడు ఈహెచ్ఎస్ కార్డు తప్పనిసరిగా తీసుకురావాలని, కంటి శాస్త్ర చికిత్సలు హైదరాబాదు ఆసుపత్రిలో చేయించుకో దలుచుకున్నవారికి బస్సు చార్జీలు, ఉచిత భోజన సదుపాయాలు కలవని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏర్పాటు చేసిన సమావేశంలో సంఘ సభ్యులైన జి.వెంకన్న, కే.మధుసూదన్‌రావు, ఎస్.హనుమంతరావు, ఎం.ఎ ఖాదర్, వై.రామచంద్రరావు, జి.తులసీదాస్, సిహెచ్.నరసింహులు, జి.వి.సత్యనారాయణ, మల్లికార్జున్‌రావు, ఎస్.వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే తెల్లం వెంకటరావుతో ఏనుగుల రాకేష్ రెడ్డి భేటీ






**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:**

భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావును ఆదివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అరికెల తిరుపతిరావు, బూర్గంపహాడ్ మండల అధ్యక్షులు రమణారెడ్డి, సీనియర్ నాయకులు రమేష్ గౌడ్, ఉద్యమ నాయులు కొండమక్కుల సాయిబాబు, అకోజు సునీల్, యూత్ అధ్యక్షులు గాడి విజయ్, కార్యదర్శి ఆకుల వెంకట్, ఉపాధ్యక్షులు పుల్లగిరి నాగేంద్ర, ఆకుల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా అమ్మవారి కళ్యాణం

## కళ్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, పోతిరెడ్డి దంపతులు

**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:**

బూర్గంపహాడ్ మండలం ముసలమడుగు గ్రామ పంచాయతీ పరిధిలోని మణుగూరు క్రాస్ రోడ్ నందు గల తిరుపతమ్మ అమ్మవారి దేవాలయం నందు శనివారం రాత్రి శ్రీ గోపయ్య ఆర్య సమేత శ్రీ తిరుపతమ్మ అమ్మవారి వార్షిక కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లుతో పాటు మాజీ పిఎసిఎస్ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, ధనలక్ష్మి దపంతులు కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు ఆలయ నిర్వాహాక కమిటీ సభ్యులు వారిని ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి సత్కరించారు. ఆలయ అర్చకులు పూజా కార్యక్రమాల అనంతరం వారికి అమ్మవారి తీర్థం ప్రసాదాలతో పాటు ఆశీర్వచనం అందించారు.





## కిరాణా షాపు, బైక్, గడ్డివాము తగులబెట్టిన గుర్తు తెలియని వ్యక్తులు





*బోనకల్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త*

మండలంలోని చిరునోముల గ్రామంలో కిరాణాషాప్‌కు, బైక్, గడ్డివాముకు గుర్తు తెలియని వ్యక్తులు తగులబెట్టిన ఘటన ఆదివారం తెల్లవారు జామున జరిగింది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. చేపలమడుగు తిరుపతిరావుకు చెందిన కిరాణాషాప్‌కు, చేపలమడుగు అనే రైతుకు చెందిన గడ్డివాము, చేపలబడుగు శ్రీనుకు చెందిన ద్విచక్ర వాహనాన్ని గుర్తు తెలియని వ్యక్తులు దగ్ధం చేశారు. తెల్లవారు జామున 3 గంటల సమయంలో పెట్రోలు పోసి నిప్పు అంటించారని పోలీసులకు బాధితులు ఫిర్యాదు చేశారు. ఈ ఘటనకు పాల్పడిన వారిని త్వరలోనే పట్టుకుంటామని ఎస్ఐ మధుబాబు తెలిపారు. సుమారు లక్షన్నర రూపాయల ఆస్తి నష్టం జరిగిందని బాధితులు తెలిపారు.

## పెండింగ్ డిఏ బిల్లులు మంజూరు చేయాలి విద్యా కమిషన్ ఏర్పాటు చేయాలి



*బోనకల్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త*

పెండింగ్ డిఏ బిల్లులు, ఈ, కుబేర్లో పెండింగ్‌లో ఉన్న బిల్లులును వెంటనే మంజూరు చేయాలని టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు జి.వి.నాగేశ్వరరావు అన్నారు. మండలంలోని ముష్టికుంట్ల గ్రామంలో ఆదివారం టిఎస్ యుటిఎఫ్ ముఖ్యకార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు జివి.నాగమల్లేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు మాట్లాడారు. పెండింగ్‌లో ఉన్న డిఏలను విడుదల చేయాలని, ఉపాధ్యాయులకు ప్రత్యేక టెట్ నిర్వహించి ప్రమోషన్లు బదిలీలు చేపట్టాలని పాఠశాలల సంఖ్యకు అనుగుణంగా విదానయ జిల్లాలు ఏర్పాటు చేసి పర్యవేక్షణ అధికారులు నియమించాలని, విదానయ కమిషన్ ఏర్పాలు చేయాలని, పండిట్, వ్యాయామ ఉపాధ్యాయులకు ప్యారిటీ స్కేల్స్ ఇవ్వాలని, గురుకుల ఉపాధ్యాయ నియమాకాలు కంటే ముందుగానే ప్రమోషన్లు బదిలీలు చేపట్టాలని కోరారు. కేర్ టేకర్సును నియమించాలని, హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, కేజీబివి ఉపాధ్యాయులకు ప్రతి నెల మొదటి తేదీన వేతనాలు ఇవ్వాలని, వారికి మినిమం బేసిక్ పే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ ముఖ్య కార్యకర్తల సమావేశంలో టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు ఎ.వెంకన్న, జిల్లా నాయకులు ఉద్దండు, షరీఫ్, మండల కార్యదర్శి గుగులోత్ రామకృష్ణ, కొట్టే వెంకటరత్నం, రిటైర్డు ఉపాధ్యాయులు పివి.అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

## వంశీకృష్ణకు నివాళి



*బోనకల్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త*

మండల పరిధిలోని గోవిందాపురం ఎల్ గ్రామంలో గత కొన్ని రోజుల క్రితం వార్డు సభ్యులు పొన్నం రాంబాబు మేనల్లుడు వంశీకృష్ణ ఇటీవల మృతి చెందాడు. ఆయన దశదిన కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమానికి సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు నివాళ్లర్పించి వారి కుటుంబానికి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు నల్లమోతు నాగేశ్వరరావు, మండల కేవిపిఎస్ నాయకులు ఏసుపోగు బాబు, పోలూరు గాంధీ, తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డుకు శంకుస్థాపన



*మధిరరూరల్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:*

మధిర మండల పరిధిలోని వంగవీడు గ్రామంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కృషితో మంజూరైన ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణానికి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మధిర ఏఎంసీ మాజీ చైర్మన్ రంగా హన్మంతరావు, కాంగ్రెస్ నాయకులు అయిలూరి సత్యనారాయణరెడ్డి, నిడమానూరి వంశీకృష్ణ, ఓబుల శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ అయిలూరి రామకోటమ్మ, మాజీ సర్పంచ్ బండి వెంకటేశ్వర్లు, సముద్రాల పురుషోత్తం, ఓబుల లక్ష్మారెడ్డి, వాసిరెడ్డి ప్రదీప్, సుధాకర్‌రెడ్డి, చెరుకూరి సురేష్, దర్శి కృష్ణ, భూక్యా సక్రు, ఏసుపాదం, భూక్యా రాంబాబు, రావిరాల సత్యనారాయణ, ఆదిమూలం శ్రీనివాస్, మైలవరపు చక్రీ, కర్నాటి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల వలయంలో మునిసిపాలిటీ 20వ వార్డు పట్టించుకోని మునిసిపల్ అధికారులు..




*మధిరరూరల్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:*

మధిర మునిసిపాలిటీ పరిధిలోని 20వ వార్డు పలు సమస్యలతో కునారిల్లుతుంది. సీసీ రోడ్లు, సైడ్ డ్రెయినేజీలు, పంపు కనెక్షన్లు దక్కించుకున్న సదరు కాంట్రాక్టర్ తన ఇష్టానుసారంగా పనులు చేసి వదిలేశాడని ఆవార్డు ప్రజలు ఆరోపిస్తున్నారు. ఆ వీధిలో ఒక కల్వర్టు పగులగొట్టి నెలరోజులవుతున్నా దాన్ని పూడ్చకపోవడంతో ద్విచక్రవాహనదారులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. అదేవిధంగా సీసీ రోడ్డు, డ్రెయినేజీకి మధ్యలో మొరం పోయకపోవడంతో ద్విచక్రవాహనదారులు అదుపుతప్పి డ్రెయినేజీలో పడిపోయి పలు ప్రమాదాలకు గురైన సంఘటనలు కోకొల్లలున్నాయి. రాత్రుల సమయాల్లో మరీ ఇబ్బందికరంగా మారిందని స్థానికులు వాపోతున్నారు. కొన్నిచోట్ల పంపు కనెక్షన్ల కోసం తవ్విన గుంతలను పూడ్చకుండా వదిలేయడంతో చిన్నపిల్లలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. సదరు కాంట్రాక్టర్, పాలకవర్గం కుమ్మక్కై తమ వార్డు సమస్యలను పట్టించుకోవడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. తమ వార్డులోని సమస్యలపై మునిసిపల్ చైర్‌పర్సన్, కమిషనర్, ఏఈకి ఎన్నిసార్లు ఫోన్లు చేసినా పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా మునిసిపాలిటీ పాలకవర్గం, కమిషనర్ స్పందించి తమ వార్డులోని సమస్యలను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

## పేదలకు ఇంటిస్థలాలు అందించాలి

*గరిడేపల్లి, పిబ్రవరి 25 ప్రభాతవార్త*

అర్హులైన పేదలందరికి ఇంటి స్థలాలతో పాటు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి అందించాలని మండల సిపిఎం కార్యదర్శి షేక్ యాకూబ్ డిమాండ్ చేశారు. మంగాపురం గ్రామంలో ఆదివారం జరిగిన సిపిఎం జనరల్‌బాడీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత ప్రభుత్వం 2016 సంవత్సరంలో సమగ్ర సర్వే చేసి రాష్ట్రవ్యాప్తంగా 30లక్షల కుటుంబాలకు ఇంటి స్థలాలు లేవని నివేదిక ఇచ్చిందని తెలిపారు. ఈనివేదక ప్రకారం ప్రతి కుటుంబానికి 120 గజాల ఇంటి స్థలం, ఎస్సీ ఎస్టిలకు ఇంటిస్థలంలో పాటు 6లక్షల రూపాయలను అందించాలని కోరారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అర్హులైన వారందరికి ఇంటిస్థలంతో పాటు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తామని హామి ఇచ్చిందని ఆరు గ్యారంటీ పథకాల్లో ఇది కూడా అమలు చేయాలని కోరారు. గత ప్రభుత్వం ప్రజలను మభ్యపెట్టి పది సంవత్సరాలు మోసం చేసిందని దీనిని దృష్టిలో పెట్టుకుని కాంగ్రెస్ ప్రభుత్వం బిఆర్ఎస్‌లా మోసం చేయకుండా ఇచ్చిన హామిని వెంటనే అమలుచేసి మాట నిలబెట్టుకోవాలని కోరారు. కార్యక్రమంలో బూర చిన్న ధరావత్ పంతులు, బానోతు లాలు, నిర్మల సైదమ్మ, లక్ష్మి, పద్మ, నాగయ్య,కోటియ, రావూరి మంగయ్య, భీమ్లా పాల్గొన్నారు.




## వలస కూలీలకు దుస్తుల వితరణ



*మధిరరూరల్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:*

ఇతర రాష్ట్రాల నుంచి బ్రతుకుదెరువు కోసం మధిర పట్టణంతోపాటు మండలానికి వచ్చిన వలస కూలీలకు లంకా సేవా పౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం దుస్తులను వితరణ చేశారు. పలువురు దాతల నుంచి సేకరించిన దుస్తులను మండల పరిధిలోని మాటూరు క్రాస్‌రోడ్డు, రాజవరం, దెందుకూరు, మడుపల్లి ప్రాంతాల్లో మిర్చికోతలు ఇతర పనులకు వచ్చిన కూలీలతోపాటు మధిరలో వినాయక బొమ్మలు తయారుచేస్తున్న రాజస్థాన్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల కూలీలకు కూడా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పౌండేషన్ చైర్మన్ లంకా కొండయ్య మాట్లాడుతూ అందరికి నా బృందంతో సేకరించి ఇవ్వాలంటే కష్టంగా ఉంటుందని అందువలన గ్రామాల్లో యువత ఒక గ్రూపుగా ఏర్పాటుచేసుకొని మీమీ గ్రామాల్లో అదనపు దుస్తులను సేకరించి వలస కూలీలకు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లంకా సేవా పౌండేషన్ వలంటీర్లు శ్యామ్, ప్రవీణ్, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## మెగా మ్యాథ్స్ టాలెంట్ టెస్టులో ప్రతిభ చాటిన భరత్ విద్యార్థులు



*మధిరరూరల్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:*

మధిర మునిసిపాలిటీ పరిధిలోని మడుపల్లి గ్రామంలోని శివాలయ ప్రాంగణంలో ఆదివారం ప్రభుత్వ, ప్రైవేట్ మ్యాథ్స్ టీచర్స్ అండ్ లెక్చరర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా మ్యాథ్స్ టాలెంట్ టెస్టులోని మధిరలోని భరత్ విద్యాసంస్థల విద్యార్థులు ప్రతిభ చాటారు. అనిల్, ఉజ్వల్, అనూష, బిందు, లిఖిత అత్యుత్తమ ప్రతిభ కనపరిచి వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ, పంచమ, ఆరోవ బహుమతులు సాధించారు. ఈ సందర్భంగా ప్రతిభ చాటిన విద్యార్థులను విద్యాసంస్థల అధినేత శీలం విద్యాలత వెంకటరెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జింకల కోటేశ్వరరావు, ఉమ, డీన్, రవీందర్‌రెడ్డి, స్రవంతి పాల్గొన్నారు.

### గరిడేపల్లి మండలానికి 2కోట్ల 50లక్షల నిధులు మంజూరు

*గరిడేపల్లి,పిబ్రవరి 25 ప్రభాతవార్త*

గరిడేపల్లి మండలానికి సిసి రోడ్ల అభివృద్ధి కోసం రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి 2 కోట్ల 50 లక్షల రూపాయల నిధులు మంజూరు చేసినట్లు ఎంపిపి పెండెం సుజాతశ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. మండల కేంద్రమైన గరిడేపల్లిలోని ఎరుకల వాడలో 20లక్షలతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను ఆదివారం మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్‌రెడ్డితో కలిసి ఆమె ప్రారంభించారు. మండలానికి ఎన్ఆర్ఈజిఎస్ పథకం కింద ఈ నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. మండలంలోని గ్రామాల్లో ప్రజలకు ఎంతో అవసరమైన రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పెండెం శ్రీనివాస్‌గౌడ్, పయిడిమర్రి రంగనాథ్, పెండెం ముత్యాలు, గట్టికొప్పుల లక్ష్మారెడ్డి, గట్టికొప్పుల కృష్ణారెడ్డి, కొలిపాక కృష్ణ, పాల్గొన్నారు.

# విజ్‌డమ్ హైస్కూల్‌లో ఘనంగా జరిగిన వీడ్కోలు వేడుకలు

**నర్సంపేట, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త**

పట్టణంలోని విజ్‌డమ్ హైస్కూల్ నందు పదవ తరగతి విద్యార్థినీ,విద్యార్థులకు తొమ్మిదవ తరగతి విద్యార్థినీ,విద్యార్థులు ఘనంగా వీడ్కోలు వేడుకలను నిర్వహించారని పాఠశాల డైరెక్టర్ జావేద్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి రామయ్య, అన్నం ఫౌండేషన్ వ్యవస్థాపకులు అన్నం శ్రీనివాస్, ప్రధాన వక్త పూర్ణిమ, దేశం కోసం ప్రకాష్, లీడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కాసుల రవికుమార్, పాఠశాల డైరెక్టర్ జావేద్, కరస్పాండెంట్ జహంగీర్, అకాడమిక్ అడ్వైజర్ నాజియా ఇక్బాల్, ప్రీ స్కూల్ ప్రిన్సిపాల్ ఫహీం సుల్తాన, వైస్ ప్రిన్సిపాల్ ప్రకాష్, హారిక, వీరభద్రయ్య, రాము, ఇలియాస్, శివరాజ్, రఘుపతి రెడ్డి, కుమారస్వామి, ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి రామయ్య పాఠశాల ఆవరణలో మొక్కలను నాటారు.తర్వాత ముఖ్య అతిథిగా హాజరైన రామయ్య మాట్లాడుతూ సమాజంలోని ప్రతీ ఒక్కరు తమ వంతుగా ప్రతి రోజు ఎక్కడో అక్కడ ఒక మొక్క నాటాలని లేకపోతే



భవిష్యత్తులో ఆక్సీజన్‌ని కొనుక్కునే పరిస్థితి వస్తుందని,మొక్కలు నాటడమే కాకుండా విధిగా కాపాడాలని పేర్కొన్నారు.బాల్య దశ నుండే మొక్కలను నాటడం తనకిష్టమని వనజీవి రామయ్య పేర్కొన్నారు.విద్యార్థులు తాము కోరుకున్న రంగంలో రాణించాలని,తద్వారా తమ తల్లిదండ్రుల కలలను సార్థకం చేయాలని కోరారు.అన్నం ఫౌండేషన్ వ్యవస్థాపకులు శ్రీనివాస్ మాట్లాడుతూ సమాజంలోని విద్యార్థి దశ నుండే సేవాగుణం అలవాటు చేసుకోవాలని, ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలని చెప్పారు. దేశం కోసం ప్రకాష్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కూడా విద్యార్థి దశ నుండే కుల,మత,వర్గ విభేదం లేకుండా సమాజం కోసం తమవంతు బాధ్యతగా దేశం కోసం ఏదైనా ఒక మంచి పనిని చేయాలని పేర్కొన్నారు.ప్రధాన వక్త పూర్ణిమ మాట్లాడుతూ విద్యార్థి దశలోనే ఉన్నతమైన లక్ష్యాన్ని ఏర్పరచుకోవాలని,దాని కోసం పట్టుదలతో శ్రమించాలని, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరును తెచ్చుకోవాలని సమాజంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని తెలిపారు.మరొక వక్త రవికుమార్ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు చెడు అలవాట్లకు లోను కాకుండా,ముఖ్యంగా పరీక్షల సమయంలో సెల్‌ఫోన్లకు దూరంగా ఉంటూ, పట్టుదలతో కష్టపడి చదివి పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని,కోరుకున్న రంగాల్లో చేరి మంచి పేరు ప్రఖ్యాతలు పొందాలని సూచించారు.




## వినియోగదారుల నమ్మకం విష్ణువిహార్ వెంచర్



**కొత్తగూడెం ప్రభాతవార్త:**

వినియోగదారుల నమ్మకాన్ని చూరగొన్న బృందావన్ డెవలపర్స్ వారి సంస్థ విష్ణు విహార్ వెంచర్స్ అని ప్రజలకు మరింత చేరువై అభివృద్ధి చెందాలని జెడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు బిక్కసాని నాగేశ్వరరావు, డాక్టర్ శంకర్ నాయక్, తెలంగాణ మైనార్టీ రాష్ట్ర నాయకులు నయీం ఖురేషీ, జిల్లా కాంగ్రెస్ నాయకులు తూము చౌదరీలు అన్నారు. సుజాతనగర్ మండల పరిధిలోని వేపలగడ్డ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన విష్ణువిహార్ వెంచర్ బ్రోచర్‌ను ఆదివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ కొప్పుల కృష్ణారెడ్డి, పైడిమర్ల శ్రీనివాస్ రెడ్డి, మెండే మోహన్‌రావు, ముగ్ధుల్ ఖురేషీ, వ్యాపారస్తులు వల్లభదాసు నారాయణ, అన్నుదాస్ జకోటియా, డాక్టర్ ప్రవీణ్‌రెడ్డి, హరి, కాసాని ఐలయ్య, కాసాని శ్రీనివాస్ రెడ్డి, తులసి రెడ్డి, శ్యామ్ సుందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బంధు శారద తృతీయ వర్ధంతి



**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:**

ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు భార్య బంధు శారద తృతీయ వర్ధంతి సందర్భంగా ఆదివారం ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ కార్యాలయంలో శారద తృతీయ వర్ధంతి సందర్భంగా బంధు శారద చిత్రపటానికి ఆల్ పెన్షనర్స్ భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు చల్లగుల్ల నాగేశ్వరరావు, భద్రాద్రి జిల్లా గౌరవ అధ్యక్షులు ఎన్‌విఎస్ఎస్ నారాయణ, డివిజన్ అధ్యక్షుడు బందు వెంకటేశ్వరరావు తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కెఎస్ఎల్‌వి ప్రసాద్, నాలం సత్యనారాయణ, సుబ్బయ్య చౌదరి, ఎస్.రాజబాబు, జి.మురళీకృష్ణ, ఎం.కిషన్‌రావు, బంధు నరసింహారావు, చుక్కా రాంబాబు, ఐవి సత్యనారాయణ, వి.రాంబాబు, వీరభద్రరావు, బిజెఎల్‌పి దాస్, కుటుంబ సభ్యులు కాలినేని చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## టాలెంట్ టెస్టులో బ్రిలియంట్ విద్యార్థుల ప్రతిభ

**సారపాక ప్రభాతవార్త:**





బూర్గంపహాడ్ మండలంలోని సారపాక బ్రిలియంట్ స్కూల్‌కు చెందిన విద్యార్థులు కే.నవీత్, కే.సతీష్ గౌడ్ మండల స్థాయిలో ఎస్ఎఫ్ఐ టాలెంట్ టెస్టులో విజయం సాధించి, జిల్లా స్థాయి పోటీకి అర్హత సాధించగా వారికి ఈ సందర్భంగా బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ బిఎన్ఆర్ అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా తోటి విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, మునుముందు జరగబోయే 10వ తరగతి పరీక్షలో మొదటి స్థానం సాధించాలని ఆకాంక్షించారు.

## సిఐని కలిసిన యువ మోర్చా నాయకులు

**నర్సంపేట, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త**

నర్సంపేట సిఐ రమణ మూర్తిని మర్యాదపూర్వకంగా భారతీయ జనతా యువ మోర్చా నాయకులు కలిశారు.పట్టణ యువ మోర్చా నాయకులు, బిజెపి నర్సంపేట పట్టణ అధ్యక్షులు బాల్నే జగన్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## అగంతలను గుర్తించాలి-పోలీస్ చర్యలు తీసుకోవాలి

### బీఆర్ఎస్ ప్రచార కార్యదర్శి కొటేరు శ్రీనివాసరెడ్డి

**చర్ల ప్రభాతవార్త:**

ఆర్.కొత్తగూడెం గ్రామంలో రోజురోజుకు జరుగుతున్న సంఘటనలతో గ్రామంలో ఆందోళన నెలకొందని, వారిని గుర్తించి పోలీసులు గట్టి చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ ప్రచార కార్యదర్శి కొటేరు శ్రీనివాసరెడ్డి అన్నారు. దానవాయిపేట గ్రామానికి చెందిన కుంజా భద్రయ్య అనే రైతు కల్లంలో ఆరబెట్టిన సుమారు 15 క్వింటాల మిర్చిని తగలబెట్టారని, సుమారు రూ.3లక్షల ఆస్తి నష్టం జరిగిందని అన్నారు. ఆదివారం గ్రామానికి వెళ్లి తగలబడ్డ మిర్చిని పరిశీలించారు. నష్టపోయిన రైతు కుటుంబాన్ని వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. గడిచిన పది రోజుల్లో దానవైపేట గ్రామంలో ఇది మూడో దుర్ఘటన అన్నారు. పదిరోజుల క్రితం ఒక చర్చికి నిప్పు పెట్టారని, అలాగే అదే గ్రామంలో రెండు పాడి పశువుల్ని కూడా మందు పెట్టి చంపడం జరిగిందన్నారు. ఈ రెండు సంఘటన కూడా గుర్తు తెలియని వ్యక్తులు చేశారని, అది మరవక ముందే మరో దుర్ఘటన భయాందోళన చెందాల్సి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.కొత్తగూడెం మాజీ సర్పంచ్ తుర్రం రవి, సహాయ కార్యదర్శి ఆలం ఈశ్వర్, యూత్ అధ్యక్షుడు కాకి అనిల్, నాగరాజు, బోళ్ళ వినోద్, పాయం చలపతి, లకం సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## సైన్స్ డే వేడుకల్లో ఉప్పరపల్లి విద్యార్థి ప్రతిభ



**చెన్నారావుపేట, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త**

నేషనల్ సైన్స్ డే వేడుకల్లో మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని ప్రతిభ చాటుకుంది. నేషనల్ సైన్స్‌డే కవితల విభాగంలో ఉప్పరపల్లి పాఠశాల విద్యార్థి కల్లెపు శ్రీజ జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి పొందగా రాష్ట్ర స్థాయిలో ఐదవ స్థానంలో నిలిచి కన్సోలేషన్ బహుమతి అందుకున్నట్లు పాఠశాల హెచ్ఎం జయ తెలిపారు. ఈ మేరకు విద్యార్థిని జిల్లా విద్యాశాఖాధికారిని వాసంతి చేతుల మీదుగా బహుమతి అందుకుంది. కాగా గైడ్ టీచర్‌గా వ్యవహరించిన మాధవి, సుందర్‌లు వ్యవహరించారు. ఈ మేరకు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మంత్రులకు స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్





**కొత్తగూడెం ప్రభాతవార్త:**

సోలార్ పవర్ ప్యానల్ ఉత్పత్తి కేంద్రం ప్రారంభోత్సవ సందర్భంగా సింగరేణి గెస్ట్ హైస్‌కు విచ్చేసిన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావును ఆదివారం జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు.

## ప్రణాళికాబద్ధంగా కోల్ బెల్ట్ ప్రాంతాలను అభివృద్ధి చేయాలి




**కొత్తగూడెం ప్రభాతవార్త:**

సింగరేణి మనుగడ, కోల్ బెల్ట్ ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రతిపాదనలో ఉన్న నూతన భూగర్భ బొగ్గుబావులను ఏర్పాటు చేయాలని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు కోరారు. రామవరం ఏరియాలో సింగరేణి ఆధ్వర్యంలో నిర్మించిన సోలార్ పవర్ ప్లాంట్ ప్రారంభోత్సవానికి వచ్చిన సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను కలిసి వినతిపత్రలు అందించారు. అనంతరం ప్లాంట్ ప్రారంభోత్సవ సభలో కూనంనేని మాట్లాడుతూ.. అందించిన వినతిపరతాలపై సానుకూలంగా స్పందించాలని కోరారు. ఏజెన్సీ గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించేందుకు నిధులు మంజూరు చేయాలని కోరారు. ప్రణాళిక బద్దంగా కోల్ బెలన్ట ప్రాంతాలను అభివృద్ధి చేయాలని కోరారు. కూనంనేని వెంట సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే.సాబీర్ పాషా ఉన్నారు.

## సమ్మక్క సారలమ్మ జాతర హుండీ లెక్కింపు



**తరిగొప్పుల, ఫిబ్రవరి25 ప్రభాతవార్త :**
మండలకేంద్రంలోని బొంతగట్టు నాగారం, బొత్తలపర్రె గ్రామ ఏడు పోచమ్మల గుడివద్ద వెలసిన సమ్మక్క సారలమ్మ జాతర హుండీ లెక్కింపు ఆదివారం నిర్వహించారు. ఈసందర్భంగా జాతర కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఈసంవత్సరం జాతర ఉత్సవాలలో 1లక్షా 37వేల 731రూపాయల హుండీ ఆదాయం వచ్చిందని, సుమారు 15వేల విలువైన వెండి వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో జాతర కమిటీ చైర్మన్ సభావట్ రాజు, వైస్ చైర్మన్ నామ్ శ్రీనివాస్, కుర్రె మల్లయ్య, ఎంపీటీసీ భూక్య జుంలాల్, భూక్య రవి, సుధాకర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బొడ్రాయి ప్రతిష్ట భూమిపూజ



**తరిగొప్పుల, ఫిబ్రవరి25 ప్రభాతవార్త :**
మండలకేంద్రంలో బొడ్రాయి ప్రతిష్ట ప్రారంభ భూమి పూజను గ్రామ పురోహితుడు చెప్పల సతీష్‌శర్మ గ్రామస్తుల ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పురోహితుడు సతీష్‌శర్మ మాట్లాడుతూ రాబోయే ఏప్రిల్ నెల 4,5,6తేదీలలో చెన్నకేశవాలయం, భక్తాంజనేయస్వామి ఆలయాల పునఃప్రతిష్ఠలు, 22నుంచి 25వరకు దుర్గామాత పెద్దమ్మతల్లి, బొడ్రాయి ప్రతిష్ట ఉత్సవాలు జరుపడానికి నిర్ణయించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ అర్జుల మధుసూదన్‌రెడ్డి, చిలువేరు లింగం, జగన్మోహన్‌రెడ్డి, అంకం శ్రీనివాస్, చెన్నూరి సంజీవ, పండుగ కనకయ్య, సుధాకర్‌రెడ్డి, ఆవుల రాములు, అంకం రాజారాం, సుంకరి యాదగిరి, శ్రావణ్‌రెడ్డి, ఇంద్రారెడ్డి, భూస యాదయ్య, తాళ్లపల్లి పోషయ్య, తలకొక్కుల రవి, నడిగోటు సతీష్, అరుణ్‌రెడ్డి, ఎండబట్ల రవి, వినేష్ గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభా పురస్కారాన్ని అందుకున్న విద్యార్థి యామ శివ

**దేవరుప్పుల, ఫిబ్రవరి25 ప్రభాతవార్త :**



ఆదివారం హైదరాబాద్‌లోని కూకట్‌పల్లిలో జరిగిన స్టేట్ లెవల్ అబాకస్, వేదిక మ్యాథ్స్ టాలెంట్‌లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన జనగామ జిల్లా దేవరుప్పుల మండలకేంద్రంలోని శ్రీ సాయి ప్రశాంతి విద్యానికేతన్ పాఠశాల విద్యార్థి యామశివ(3వ తరగతి)ప్రతిభ పురస్కారం అందుకున్నాడు. ఈసందర్భంగా ప్రతిభ పురస్కారాన్ని అందుకున్న విద్యార్థి శివను శ్రీసాయి ప్రశాంతి విద్యానికేతన్ కరస్పాండెంట్ తోటకూరి పాండుకృష్ణ, పాఠశాల యాజమాన్యం అభినందించారు.

## ఇచ్చిన హామీలు అమలుచేయడంలో చిత్తశుద్ధిని చాటాలి





**జనగామ టౌన్, ఫిబ్రవరి25 ప్రభాతవార్త :**
రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో హామీలను ఇచ్చిందని, కానీ వాటిని అమలు చేయడంలో చిత్తశుద్ధిని చాటుకోవాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సి రెడ్డి అన్నారు. జనగామ జిల్లాకేంద్రంలోని రైల్వేస్టేషన్ రోడ్డులోగల ప్రభుత్వ పాఠశాలలో టీఎస్‌యుటీఎఫ్ జిల్లా విస్తృత కార్యవర్గ సమావేశంను జిల్లా అధ్యక్షులు పి.చంద్రశేఖర్‌రావు ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సి రెడ్డి హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో హామీలను ఇచ్చిందని, కానీ వాటిని అమలు చేయడంలో చిత్తశుద్ధిని చాటుకోవాలని అన్నారు. కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీంను రద్దుచేసి పాతపెన్షన్ అమలుచేయాలని, పెండింగ్‌లో ఉన్న బిల్స్‌ను మంజూరు చేయాలని, 3 డీఏలను పార్లమెంట్ ఎన్నికలకన్నా ముందే ప్రకటించాలని అన్నారు. నేడు ప్రభుత్వ విద్యారంగంలో అనేక యాజమాన్యాల పాఠశాలలు ఉన్నాయని ఈ అన్ని రకాల పాఠశాలలు అనేక సమస్యలు నెలకొన్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. అలాగే కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం తన ఫాసిస్టు విధానాలతో విద్యను కాషాయీకరణం చేసే కుట్రను ప్రజాతంత్ర శక్తులు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. సమావేశంలో జనగామ జిల్లా వ్యాప్తంగా టీఎస్‌యుటీఎఫ్‌కు చెందిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మొత్తం యాభైమంది పాల్గొన్నారు.

## రాష్ట్ర అబాకస్, వేదిక గణిత పోటీలలో ఎంపికైన విద్యార్థినిలు



**పాలకుర్తి, ఫిబ్రవరి25 ప్రభాతవార్త :**
పాలకుర్తి మండలం చెన్నూరు గ్రామంలోని మహర్షి విద్యా మందిర్ పాఠశాల విద్యార్థినిలు విశ్వం ఎడ్యుకేషన్ సంస్థ నిర్వహించిన రాష్ట్ర అబాకస్, వేదిక్ గణిత పోటీలలో నేషనల్ లెవల్‌కు పాఠశాలకు చెందిన 7వ తరగతి విద్యార్థినిలు మారబోయిన యామిని, అబాకస్ కన్సోలేషన్ రెండవస్థానం, గుగులోతు కావ్యకు రాష్ట్ర ప్రైవేటు పాఠశాల అసోసియేషన్ అడ్వయిజర్ యాదగిరి శేఖర్‌రావు బహుమతి ప్రధానం చేశారు. త్వరలో జరగబోయే జాతీయస్థాయి పోటీలో వీరిద్దరికి అవకాశం రావడం ఆనందంగా ఉందని అభినందనలు తెలిపారు. ఈసందర్భంగా మహర్షి విద్యామందిర్ పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో వగిడోజు వెంకటచారి, గుత్తికొండ నరేందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## టాడి కార్పోరేషన్ సహకారంతో బాధిత కుటుంబానికి చెక్కు అందచేత



**పాలకుర్తి, ఫిబ్రవరి25 ప్రభాతవార్త :**
పాలకుర్తి మండలం దర్దేపల్లి గ్రామానికి చెందిన గిరగాని యాకయ్య గౌడ్ గతనెల 3వ తేదీన ప్రమాదవశాత్తు తాటిచెట్టుపైనుంచి పడి మృతిచెందాడు. ఈసందర్భంగా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్, బీసీ సంక్షేమశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశంగౌడ్ ఆదేశాలతో జనహక్కుల పోరాట సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు యెలికట్టే విజయ్‌కుమార్ సహకారంతో గీతాకార్మికుడి కుటుంబాన్ని ఆదివారం పరామర్శించారు. ఈసందర్భంగా గిరగాని వరలక్ష్మీకి రూ.25వేల విలువైన కల్లుగీత కార్పోరేషన్ చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో గౌడ జనహక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూల వెంకటేశ్వర్లు, గిరగాని సమ్మయ్య, కమ్మగాని పరమేశ్వర్, తాళ్ల సోమనారాయణ, పాడిశెట్టి వెంకన్న, గిరగాని నర్సయ్య పాల్గొన్నారు.

## రాష్ట్ర యూత్‌కాంగ్రెస్ సమావేశంలో జాబితా అందచేత



**ప్రభాతవార్త ప్రతినిధి,జనగామ :**
తెలంగాణ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఎక్సెక్టివ్ సమావేశంలో జనగామ జిల్లాలో చురుకైన యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల జాబితా అందించినట్లు జనగామ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బనుక శివరాజ్ యాదవ్ తెలిపారు. ఆదివారం గాంధీభవన్‌లో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి అధ్యక్షతన తెలంగాణ యూత్ కాంగ్రెస్ స్టేట్ ఎక్సెక్టివ్ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఏఐసీసీ జాయింట్ సెక్రటరీ, యూత్ కాంగ్రెస్ జాతీయ ఇన్‌చార్జి కృష్ణ అల్లవారు, యూత్ కాంగ్రెస్ ముఖ్యనాయకులతోపాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వివిధ జిల్లాల అధ్యక్షులతోపాటు జనగామ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బనుక శివరాజ్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో 2024పార్లమెంట్ ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ ప్రణాళికపై చర్చించినట్లు, యూత్ కాంగ్రెస్ డోర్ టు డోర్ ప్రచారంపై చర్చించి రివ్యూవ్ చేపట్టడం జరిగిందని, అలాగే యూత్‌కాంగ్రెస్ ఆధ్వర్యంలో జై జవాన్ క్యాంపెన్ ప్రారంభించినట్లు తెలిపారు. అదేవిధంగా త్వరలోనే యూత్‌కాంగ్రెస్ పూర్తిస్థాయి కమిటీలను వేయనున్నట్లు తెలిపారన్నారు. సమావేశం అనంతరం జనగామ జిల్లాలోని చురుకైన యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల జాబితాను యూత్‌కాంగ్రెస్ జాతీయ ఇన్‌చార్జి కృష్ణ అల్లవారుకు సమర్పించినట్లు శివరాజ్‌యాదవ్ తెలియచేశారు.

## క్రికెట్‌లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందచేత

**చిల్పూర్, ఫిబ్రవరి25 ప్రభాతవార్త :**
చిల్పూర్ మండలం పల్లగుట్ట గ్రామ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్‌కు బుగులు వేంకటేశ్వరస్వామి తాజా మాజీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు వారి తండ్రి తొలిదశ ఉద్యమకారుడు కీ.శే.పొట్లపల్లి చక్రీధర్‌రావు జ్ఞాపకార్థం ఆదివారం పోటీలో గెలుపొందిన విజేతలైన ప్రథమ బహుమతిని స్టేషన్‌ఘన్‌పూర్ టీమ్ గెలుపొందగా వారికి రూ.25వేలు, క్రికెట్ కిట్‌కు రూ.26వేలు అందచేశారు. అలాగే ద్వితీయ బహుమతి గెలుపొందిన పల్లగుట్ట టీంకు రూ.10వేలు చిర్ర నాగరాజు అందచేశారు. కార్యక్రమంలో మండల ఎస్ఐ వినయ్‌కుమార్, రత్నాకర్, శైమ్ కుమార్‌రెడ్డి, వేల్పుల గట్టయ్య, క్రీడాకారులు పాల్గొన్నారు.



# మళ్ళీ మోడీనే ప్రధాని...!

**-గిరిజన బిడ్డలను ముఖ్యమంత్రి, రాష్ట్రపతిలను చేసిన ఘనత బీజేపీది**
**-తెలంగాణలో 17 ఎంపీ స్థానాలు బీజేపీవే**
**-ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర ముఖ్యమంత్రి విష్ణుదేవ్‌సాయి**

**భద్రాచలం, ప్రభాతవార్త :**
రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో దేశవ్యాప్తంగా బీజేపీ గెలుపు తథ్యమని మళ్ళీ ప్రధానిగా నరేంద్రమోడీ ఉంటారని ఛత్తీస్‌ఘడ్ రాష్ట్ర ముఖ్యమంత్రి విష్ణుదేవ్‌సాయి ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. భద్రాచలంలో ఆదివారం నిర్వహించిన బీజేపీ విజయసంకల్పయాత్రలో భాగంగా జరిగిన సభలో ఆయన మాట్లాడారు. పవిత్ర పుణ్యనేల భద్రాచలం శ్రీసీతారామచంద్రులు నడయాడిన స్థలానికి సీతమ్మతల్లి జన్మించిన గడ్డ నుండి ముఖ్యమంత్రిగా, గిరిజన బిడ్డను వచ్చానని ఆయన అన్నారు. ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం నుండి ఆదివారం ప్రత్యేక హెలికాప్టర్‌లో బూర్గంపహాడ్ మండలంలోని సారపాక ఐటీసీ స్కూల్ మైదానంలో హెలిప్యాడ్ వద్ద దిగగా బీజేపీ శ్రేణులు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. ముందుగా భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని దర్శించుకున్నారు. దేవస్థానం ఆవరణం వద్దకు చేరుకున్న ముఖ్యమంత్రి విష్ణుదేవ్‌సాయికు దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి, అర్చకస్వాములు మేళతాళాలతో ఘనంగా స్వాగతం పలికారు. అర్చకస్వాములు ముఖ్యమంత్రికి వరివట్టం కట్టిన అనంతరం బలపీఠం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గర్భగుడిలో స్వామి వారికి ప్రత్యేకపూజలు చేసిన అనంతరం శ్రీలక్ష్మీతాయారమ్మ అమ్మవారిని, ఆంజనేయస్వామి వారిని దర్శించుకున్నారు. అర్చకస్వాములు స్వామి వారి విశిష్టతను తెలిపి తీర్థప్రసాదాలు అందించి, ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం ఈవో రమాదేవి స్వామి వారి పట్టువస్త్రాలు, శ్రీసీతారామచంద్రస్వామి వారి జ్ఞాపికను అందించారు. ఈవో రమాదేవి వెంట ఏఈవో శ్రావణ్‌కుమార్, బీజేపీ జిల్లా, స్థానిక కార్యకర్తలు ఉన్నారు. అనంతరం వ్యవసాయ మార్కెట్‌యార్డ్‌లో బీజేపీ జిల్లా అధ్యక్షుడు రంగా కిరణ్ అధ్యక్షతన జరుగుతున్న బీజేపీ



విజయసంకల్ప యాత్రలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ .. ఆదివాసీల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, అటల్‌బిహారీ వాజ్‌పేయ్ ప్రధానమంత్రిగా కొనసాగుతున్న కాలంలో ప్రత్యేక గిరిజన శాఖను ఏర్పాటును చేశారని, ఆ సమయంలో తాను పార్లమెంట్ సభ్యుడిగా కొనసాగడంతో ఆ శాఖకు ప్రాతినిధ్యం వహించానని అన్నారు. ఆదివాసీ గిరిజనుల అభివృద్ధికి ఆది నుండి కంకణబద్దుడినై ఉన్నానని అన్నారు. 2004 నుండి 2014 వరకు కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్ ప్రధానిగా కొనసాగిన కాలంలో దేశమంతా అవినీతిమయంగా మారిందని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా నూతనంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంకు ప్రజల నుండి వ్యతిరేకత మొదలైందని, ఇచ్చిన హామీలను నిలబెట్టలేకపోతున్నారని దుయ్యబట్టారు. ఆదివాసీ బిడ్డనైన నన్ను ముఖ్యమంత్రిగా చేయడం అయినా, రాష్ట్రపతిగా ఆదివాసీ బిడ్డ అయిన ద్రౌపతిముర్మును చేయడం అయినా ఒక్క భారతీయ జనతా పార్టీకే సాధ్యమని అన్నారు. నిరుపేదలకు అనేక పథకాలు ప్రవేశపెట్టి నిరుపేదల ఆర్థికాభివృద్ధికి బీజేపీ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ బలహీనపడిందని, కాంగ్రెస్ పార్టీ మాయమాటలు నమ్మి మరలా మోసపోవద్దని, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలోని 17 పార్లమెంట్ స్థానాలలో బీజేపీ జెండా ఎగురవేసి పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఆశీర్వదిస్తే, మూడవసారి ప్రధానమంత్రిగా నరేంద్రమోడీనే అవుతారని అన్నారు. బీజేపీ గెలుపుకై ఖమ్మం, వరంగల్, మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ స్థానాలలోని ఆదివాసీ, గిరిజనులు ప్రధాన పాత్ర పోషిస్తారని ఆకాంక్షిస్తున్నానని పేర్కొన్నారు. భద్రాచలం శ్రీసీతారాములచంద్రుల దయతో బీజేపీ విజయసంకల్ప యాత్రను భద్రాచలం నుండి ప్రారంభించడం సంతోషంగా ఉందని అన్నారు. అదేవిధంగా కామారెడ్డి శాసనసభ్యుడు కాటిపల్లి వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ .. అభివృద్ధి, సంక్షేమం ఎక్కడ ఉంటే అక్కడే బీజేపీ ఉన్నట్లేనని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బూటకపు హామీలిచ్చి అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేసేది లేదు. కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి వచ్చేది లేదని జోష్యం చెప్పారు. కామారెడ్డిలో తాజా మాజీ సీఎంలను ఓడించిన ఘనత ఒక్క బీజేపీకే సాధ్యమన్నారు. రాష్ట్రంలో పనిచేస్తున్న పోలీసులతో వారి అవసరాలకు వాడుకున్నారో తప్ప వారి బాగోగులు ఎన్నడూ పట్టించుకోలేదని, సరేండల్ లీవ్స్ ఇవ్వక రేయింబగళ్ళు వాడుకుంటున్నారని అన్నారు. మంత్రులు సీతక్క, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్‌లు వారి పరిధిలోని పోలీసుల సమస్యలను పరిష్కరిస్తుంటే స్థానికంగా ఉన్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ గెలవగానే భద్రాచలంను సర్క్యూట్ డివిజన్‌గా చేస్తామని, మరో అయోధ్యగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. అనంతరం బీజేపీ విజయసంకల్పయాత్రను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, ధర్మారావు, కాకతీయ సామ్రాజ్యవారసులు కమల్‌చంద్‌బంజ్‌దేవ్, సన్నే ఉదయ్‌ప్రతాప్, రంగా కిరణ్, కుంజా ధర్మ తదితరులు పాల్గొన్నారు.



## భద్రాద్రి రామయ్య సేవలో ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణుదేవ్‌సాయి

(మొదటి పేజీ తరువాయి..)

కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి, అర్చకస్వాములు మేళతాళాలతో ఘనంగా స్వాగతం పలికారు. అర్చకస్వాములు ముఖ్యమంత్రికి వరివట్టం కట్టిన అనంతరం బలపీఠం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గర్భగుడిలో స్వామి వారికి ప్రత్యేకపూజలు చేసిన అనంతరం శ్రీలక్ష్మీతాయారమ్మ అమ్మవారిని, ఆంజనేయస్వామి వారిని దర్శించుకున్నారు. అర్చకస్వాములు స్వామి వారి విశిష్టతను తెలిపి తీర్థప్రసాదాలు అందించి, ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం ఈవో రమాదేవి స్వామి వారి పట్టువస్త్రాలు, శ్రీసీతారామచంద్రస్వామి వారి జ్ఞాపికను అందించారు. ఈవో రమాదేవి వెంట ఏఈవో శ్రావణ్‌కుమార్, బీజేపీ జిల్లా, స్థానిక కార్యకర్తలు ఉన్నారు.

## అంకిత భావానికి దక్కిన గౌరవం

**-ఐజేయు నేత రాంనారాయణ**
**-మీడియా అకాడమీ ఏర్పాటుపై ప్రెస్ క్లబ్‌లో అభినందన కార్యక్రమం**

**ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త:**
మీడియా అకాడమీ చైర్మన్ పదవి కె.శ్రీనివాస్‌రెడ్డికి ఇవ్వడం ఐదు దశాబ్దాలుగా జర్నలిస్టుల సంక్షేమం, అభివృద్ధి, వృత్తి నైపుణ్యానికి కృషి చేస్తున్న ఆయన అంకిత భావానికి దక్కిన గౌరవమని టియుడబ్ల్యూజ (ఐజేయు) రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.రాంనారాయణ తెలిపారు. మీడియా అకాడమీ పూర్వపు ఆంధ్రప్రదేశ్ తొలి అధ్యక్షునిగా శ్రీనివాసరెడ్డి పని చేశారని, మరోసారి ఆయనకు గౌరవం దక్కడం పట్ల యావత్ జర్నలిస్టు సమాజల హర్షం వెలిబుచ్చుతుందని ఆయన అన్నారు. ఐజేయు జాతీయ అధ్యక్షులు, ప్రజాపక్షం సంపాదకులు కలివికోలను శ్రీనివాసరెడ్డిని మీడియా అకాడమీ చైర్మన్‌గా రాష్ట్ర ప్రభుత్వం నియమించడం పట్ల ఆదివారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో టియుడబ్ల్యూజే(ఐజేయు) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా రాంనారాయణ మాట్లాడుతూ.. సుధీర్ఘకాలం ఉద్యమంలో పని చేసిన శ్రీనివాసరెడ్డికి జర్నలిస్టుల సమస్యలపై ప్రత్యేకమైన అవగాహన ఉన్నదని, ప్రభుత్వానికి, జర్నలిస్టులకు మధ్య వారిధిగా పనిచేస్తూ జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని ఆయన



ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు, రాష్ట్ర సమాచార ప్రచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు రాంనారాయణ కృతజ్ఞతలు తెలిపారు. ఖమ్మం జిల్లా జర్నలిస్టు సమాజం శ్రీనివాసరెడ్డికి ప్రతి సందర్భంలోను అండగా నిలిచిందని ఈ సందర్భంగా రాంనారాయణ గుర్తు చేశారు. హెల్త్ కార్డులు, ఇండ్ల స్థలాలు, నైపుణ్య శిక్షణ తదితర విషయాలలో ఈ ప్రభుత్వం మరింత చెరువ కావాలని, అందుకు ప్రెస్ అకాడమీ దోహదపడాలని రాంనారాయణ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే(ఐజేయు) జిల్లా కార్యదర్శి ఎనుగు వెంకటేశ్వరరావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మాటేటి వేణుగోపాల్, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర నాయకులు ఎన్.వెంకట్రావు, ఖదీర్, నలజాల వెంకట్రావు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆవుల శ్రీనివాస్, కనకం సైదులు, జిల్లా కోశాధికారి నాగండ్ల శివానంద, నగర కార్యదర్శి చెడుకుపల్లి శ్రీనివాస్, జిల్లా నాయకులు వై.మాధవరావు, మోహినుద్దీన్, నామ పురుషోత్తం, మేడి రమేష్, కళ్యాణ్, కె.వెంకటేశ్వర్లు, గణేష్, సుధాకర్, సత్యనారాయణ, మధులత, డిపిఆర్ఓ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# చిన్నారులలో సృజనాత్మక నైపుణ్యాలను వెలికితీయాలి

**డిఈవో సోమశేఖరశర్మ**
**హార్వెస్ట్ టెండర్ రూట్స్ 14వ వార్షికోత్సవ వేడుకలలో వక్తలు**

**ఖమ్మం విద్యావిభాగం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త ః**
హార్వెస్ట్ టెండర్ రూట్స్ పాఠశాల 14వ వార్షికోత్సవ వేడుకలు పాకబండ బజార్‌లోని హార్వెస్ట్ ప్రాంగణంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా జిల్లా విద్యాశాఖాధికారి ఇ సోమశేఖరశర్మ హార్వెస్ట్ విద్యాసంస్థల కరస్పాడెంట్ రవిమారుత్, ప్రిన్సిపల్ ఆర్ పార్వతిరెడ్డి ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ఆదివారం ప్రారంభించారు. అనంతరం జిల్లా విద్యాశాఖాధికారి ఇ సోమశేఖరశర్మ మాట్లాడుతూ.... మారుతున్న పరిస్థితులకనుగుణంగా విద్యా విధానంలో ఉన్నత ప్రమాణాలను పాటిస్తూ బోధించాలన్నారు. విద్యార్థులకు బోధించే పద్ధతులలో వర్క్‌లెర్స్ పద్ధతిలో పాఠం నేర్పిస్తే జీవితకాలం గుర్తుంటుందని సూచించారు. ఈ సందర్భంగా హార్వెస్ట్ విద్యాసంస్థల కరస్పాండెంట్ రవిమారుత్ మాట్లాడుతూ.... చదువు అంటే పుస్తకాలు, అక్షరాలు మాత్రమే కాదని క్రీడలు




సాంస్కృతిక కార్యక్రమాలవంటి ఇతర విజ్ఞానదాయక కార్యక్రమాలలో విద్యార్థులకు భాగస్వామ్యం కల్పిస్తే మరీంత ఉన్నతంగా రానిస్తాడన్నారు. తల్లిదండ్రులు మార్పులు చూసి ఇతర విద్యార్థులతో పోల్చకుండా ఉండటం, పిల్లలపై భారం పెంచడం వంటివి చేయరాదని అన్నారు. మార్కులనేవి ప్రతిభ కొలమానం కావన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ పార్వతిరెడ్డి తమ విద్యాసంస్థల్లో చదువుతో పాటు శాస్త్ర సాంకేతిక రంగాలకు సంబ:దించిన విద్య నైపుణ్యాన్ని అంధిస్తున్నామన్నారు. విద్యార్థులకు విలువైన అవగాహన కల్పించడంలో ఎప్పుడూ ముందుంటున్నామని నలఅన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, హార్వెస్ట్ విద్యాసంస్థల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సుతారి కూలీలతో మంత్రి తుమ్మల



రఘునాథపాలెం ప్రభాతవార్త, ఫిబ్రవరి 25:
ఖమ్మం నియోజకవర్గ శాసనసభ్యులు వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం వివిధ ప్రాంతాల్లో పర్యటించారు. ప్రధానంగా సుతారి కూలీపని చేసుకొనే వారి స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. పెరుగుతున్న ధరలకి అనుగుణంగా వారికి లభిస్తున్న వేతనాలు, కుటుంబ పరిస్థితులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా కూలీలతో ఆత్మీయంగా పలకరించి వారి భుజం తట్టి ఆదుకుంటామని భరోసా కల్పించారు.




# విద్యారంగ బలోపేతం కోసం రాష్ట్ర ప్రభుత్వం నిర్దిష్టమైన ప్రణాళికను విడుదల చేయాలి

### -పీడీఎస్‌యు రాష్ట్ర అధ్యక్షుడు పీ.మహేష్




ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:
కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో విద్యారంగానికి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలని, పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయంబర్స్ మెంట్, స్కాలర్ షిప్‌లను విడుదల చేయాలని, కార్పొరేట్ విద్యాసంస్థలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పీడీఎస్‌యు) ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలోని పాత పిఆర్‌టియు ఆఫీసులో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పీడీఎస్‌యు రాః్ష అధ్యక్షులు పీ.మహేష్ మాట్లాడుతూ.. పది ఏండ్ల కేసీఆర్ ప్రభుత్వ పాలనలో ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేశారన్నారు. ఎఇన్నకల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కోసం అనేక హామీలు ఇచ్చిందని, విద్య రంగానికి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ నాయకులు వేణు, పివైఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోలా లక్ష్మీనారాయణ, టిఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ రంజాన్, పీడీఎస్‌యు ఖమ్మం జిల్లా కార్యదర్శి జి.మస్తాన్, పివైఎల్ జిల్లా అధ్యక్షులు ఉమా శంకర్, పివైఎల్ జిల్లా సహాయ కార్యదర్శి నాగరాజ్, పిడిఎస్‌యు జిల్లా నాయకులు సాగర్, రాకేష్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## సేవాలాల్ దేవాలయంలో అన్నదానం

రఘునాథపాలెం ప్రభాతవార్త, ఫిబ్రవరి 25 :
బంజారా కులదైవం సంతు శ్రీ సేవాలాల్ మహరాజ్ దేవాలయంలో బోగోబండార్ మహాఅన్నదానం నిర్వహించారు. పాండురంగాపురంలో వేంచేసివున్న ఈ ఆలయంలో ఆదివారం బంజారా కులమిత్రలు పెద్దఎత్తున హాజరై సేవాలాల్ మహారాజ్ ను కొలిచారు. సుమారు 500 కుటుంబాలు బంజారా లంబాడీ కులస్తుల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాన్ని పురస్కరించుకొని సాంప్రదాయబద్దంగా తలపాగాలు ధరించి హోమం చుట్టూ ప్రదక్షిణలు చేసి ధూప,దీప నైవేద్యాలు చేసి కులదేవత కృపకు పాత్రులయ్యారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు మూడు బాల్‌సింగ్ నాయకత్వంలో కులపెద్దలు చక్రవర్తినాయక్, మంగీలాల్‌జాదవ్, జయపాల్, భాగ్యరాజు తదితరులు పాల్గొన్నారు.

## శెట్టిని పరామర్శించిన మంత్రి తుమ్మల

ప్రభాతవార్త ఖమ్మం, ఫిబ్రవరి 25:



ప్రమాదవశాత్తు గాయపడి నగరంలోని జాబిశెట్టి హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న జిల్లా కాంగ్రెస్ నాయకుడు శెట్టి రంగారావును ఆదివారం వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్వయంగా వెళ్లి ఆయనను పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరును కాలుకి గాయం కావడంతో మెరుగైన వైద్య సదుపాయం అందించాలని వైద్యులు జాబిశెట్టి గౌతమ్‌కు మంత్రి సూచించారు. కార్యక్రమంలో నాయకులు సాదు రమేష్‌రెడ్డి, తాళ్లూరి హనుమంతరావు, సముద్రాల శ్రీనివాసరావు, నల్లమల వేణు, తుపాకుల ఏడుకొండలు, కమర్తపు మురళి, ఉపేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

# విద్యార్థులు ప్రతీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### డీఈవో సోమశేఖరశర్మ

### అట్టహాసంగా శ్రీచైతన్య ఇంటర్నేషనల్ ఒలంఫియాడ్ పాఠశాలల వార్షికోత్సవ వేడుకలు



ఖమ్మం విద్యావిభాగం,ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :
ఖమ్మంలో శ్రీచైతన్య ఇంటర్నేషనల్ ఒలంఫియాడ్ ప్రాథమిక పాఠశాలల వార్షికోత్సవ వేడుకలు అట్టహాసంగా మమత ఆస్పత్రి రోడ్డులోని శ్రీచైతన్య ఇంటర్నేషనల్ ఒలంఫియాడ్ పాఠశాల 15వ వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిధిగా డిఈవో సోమశేఖర్‌శర్మ హాజరైయ్యారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ.... ఉపాధ్యాయుల కృషి అంకితభావం అభినందనీయమని, విద్యార్థులు గొప్ప స్థాయికి చేరుకోవడానికి ఉపాధ్యాయుల నిరంతర శ్రమ గొప్పదని కొనియాడారు. మల్లెంపాటి శ్రీధర్ వంటి ఉత్సాహవంతులైన విద్యావేత్తలు విద్యార్థులలో జాతీయ భావాన్ని, పోటితత్వాన్ని పెంపొందించడంలో చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి శ్రీచైతన్య ఐపియల్ ప్రోగ్రాం విద్యార్థులు నాసా, ఆర్ఎంవో, జెయస్, ఐఎస్టీఎస్, ఎస్టీఎస్ఈ, ఎఎన్రావు, క్యాట్ వంటి జాతీయ స్థాయి పోటీ పరీక్షలలో అర్హత సాధించడం, రాబోయే మరిన్ని విజయాలకు నాంది అని ఆయన ప్రశంసించారు. కార్పొరేటర్ నిరీషారెడ్డి మాట్లాడుతూ... విద్యార్థులకు తల్లిదండ్రుల సెల్ ఫోన్ కాకుండా పుస్తకాల అలవాటు పెంచాలన్నారు. శ్రీచైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ మాట్లాడుతూ... 2008లో కేవలం 135మంది విద్యార్థులతో ఒకే ఒక్క క్యాంపస్‌తో ప్రారంభమైన శ్రీచైతన్య జూనియర్ కళాశాల నేడు పాఠశాల స్థాయిలో కూడా శాఖోపశాఖలుగా విస్తరించిందన్నారు. తమ విద్యాసంస్థలలో విద్యనభ్యసిస్తున్న విధ్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి సెమినార్లు, గెస్ట్ లెక్చరర్స్, మాథ్స్, ఇంగ్లీష్ క్లబ్, లుసిదహ్యాండ్ రైటింగ్ వంటి వినూత్న కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. మేము కొత్తగా 2024-25వ సంవత్సరం నుండి 6ఎకరాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన శ్రీచైతన్య గ్లోబల్ విస్తా స్కూల్ అంతర్జాతీయ ప్రమాణాలతో భవిష్యత్‌లో విద్యార్థుల అవసరాలకు అణుగుణంగా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. శ్రీచైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్య మాట్లాడుతూ.... శ్రీచైతన్య విద్యా సంస్థలలో విద్యనభ్యసించిన ఎందరో విద్యార్థులు నేడు రాష్ట్ర దేశ, విదేశాలలో వివిధ స్థాయిలలో ఉన్నతంగా స్థిరపడ్డారన్నారు. ఇంతటి విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎజీఎం చేతన్ మాధుర్, ప్రిన్సిపాల్స్ టీఎస్ఎన్ శర్మ, రాజ్‌కుమార్, జోషి, ఏడుకొండలు, మురళీమోహన్, నీరజ, శ్రీదేవి, రవికుమార్, వైస్ ప్రిన్సిపాల్స్ రామకృష్ణారెడ్డి, సురేష్, కోఆర్డినేటర్స్, ఇన్‌చార్జ్, డీన్స్ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విజయవంతంగా ముగిసిన మహిళల త్రిశూలం దీక్ష

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:





విశ్వ హిందూ పరిషత్, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో ఆదివారం సీక్వెల్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన మహిళల త్రిశూల దీక్షకు సుమారుగా 600 మంది దాకా పాల్గొని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సర్వశక్తివంతమైన పరమేశ్వరుని, శ్రీరాముని, శ్రీకృష్ణుని, వీర హనుమాన్‌ను స్మరించికుంటూ మన పవిత్ర హిందూ ధర్మాన్ని, సంస్కృతిని, భూ మాతను, గోమాతను రక్షించుకుంటూ నిత్యం కాపాడుకుందామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బొడ్డు కృష్ణ, జిల్లా అధ్యక్షులు బోనాల రామకృష్ణ, జిల్లా కార్యదర్శులు నేరెళ్ల శ్రీనివాస్, బాలాజీ, ఖమ్మం విభాగ్ మహిళ కార్యదర్శి నాగమణి, హైమవతి, భవ్య, ఉమ, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.




## మణుగూరులో పర్యటించిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్‌రెడ్డి



మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 25 :
పినపాక నియోజకవర్గం మణుగూరు మండల కేంద్రంలో ఆదివారం ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాల బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్‌రెడ్డి పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా తొలుత ఆయన పినపాక మాజీ ఎమ్మెల్యే , బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావును కలిసి ముఖ్య కార్యకర్తలతో మాట్లాడారు. త్వరలో జరగనున్న పట్టభద్ర ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపుకోసం కృషిచేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్‌పార్టీ నాయకులు వట్టం రాంబాబు, తాళ్లపల్లి యాదగిరిగౌడ్, యూసఫ్‌షరీఫ్, నూకారపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతదేహం ఆచూకీ లభ్యం

అశ్వాపురం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త.
మండలపరిధిలోని తుమ్మలచెరువులో శనివారం ఉదయం దొరికిన మృతదేహం ఆచూకీని పోలీసులు స్థానికుల సహాయంతో కనుగొన్నారు. మృతుడు తుమ్మలచెరువు పంచాయతీలోని కోరెంవారిగుంపుకు చెందిన పాయం బసవయ్య(35)గా గుర్తించారు. చెరువులో పడి మృతిచెందాడా లేక ఎవరైనా చంపి చెరువులో పడవేశారా అనే కోణంలో పోలీసులు విచారణ చేస్తున్నారు.

## నేడు పగిడేరులో కామ్రేడ్ కృష్ణకుమారి సంస్మరణ సభ

### మణుగూరు మండల సీపీఎం నేతలు కొడిశాల రాములు, నెల్లూరి నాగేశ్వరరావు



మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 25 :
ఈ నెల 26న మణుగూరు మండలం పగిడేరు గ్రామంలో అమర కామ్రేడ్ కృష్ణకుమారి సంస్మరణ సభ నిర్వహించనున్నట్లు సీపీఎం మండల కార్యదర్శి కొడిశాల రాములు, సీనియర్ నాయకులు నెల్లూరి నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం వారు పగిడేరు గ్రామంలో కుంజా కృష్ణకుమారి సంస్మరణ స్థూపం నిర్మాణ పనులు పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ నెల 9న అనారోగ్యంతో కామ్రేడ్ కృష్ణకుమారి అకాల మరణం పొందారని, 26న నిర్వహించే సంసర్మరణ సభకు వామపక్ష, సీపీఎం శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలి రావాలని కోరారు. ఈ సభకు రాష్ట్ర సీపీఎం నాయకులు మల్లు లక్ష్మీ, పోతినేని సుదర్శన్‌రావు, మాజీ ఎంపీ మిడియం బాబురావు, ఐద్వా జిల్లా కార్యదర్శి ఎం.జ్యోతి, బుగ్గవీటి సరళ, జిల్లా సీపీఎం కార్యదర్శి అన్నవరపు కనకయ్య తదితరులు హాజరవుతారని తెలిపారు. ఈ సమావేశంలో మండల నాయకులు సత్రపల్లి సాంబశివరావు, దామల్ల లెనిన్‌బాబు, నర్సింహారావు, కుంజా బాబురావునాగమణి, రాజు, ఈశ్వర్‌రావు, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

## రామాలయం నిర్మాణానికి గారపాటి లక్షరూపాయలు విరాళం



అశ్వాపురం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త.
మండలపరిధిలోని మొండికుంటలో నిర్మిస్తున్న శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ నిర్మాణానికి గ్రామవాస్తవ్యులు స్వర్గీయ గారపాటి మోహన్‌రావు జ్ఞాపకార్థం ఆయన సతీమణి గారపాటి శారదమ్మ కుమారుడు నరేందర్ లక్ష రూపాయల విరాళాన్ని ఆలయ నిర్మాణ కమిటీసభ్యులకు అందజేశారు. నరేందర్ తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల ఆరోగ్య పథకంలో ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా విధులు నిర్వర్తిస్తున్నాడు. ఆదివారం ఆయన మాతృమూర్తితో కలసి నిర్మాణంలోవున్న ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా దాతలకు ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## లయన్స్‌క్లబ్ షుగర్ పరీక్షలు



మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 25 :
మణుగూరు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని పూలమార్కెట్ సెంటర్ నందు షుగర్ పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ దుస్సా సమ్మయ్య, ల్యాబ్ టెక్నీషియన్ గాజుల రమేష్‌కుమార్‌లు 17మందికి షుగర్ పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షులు గాజుల పూర్ణచందర్‌రావు, ట్రెజరర్ అడబాల నాగేశ్వరరావు, జడ్‌సీ వన్నం కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## హస్తం గూటికి చేరిన బిఆర్ఎస్ నాయకులు



టేకుమట్ల, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త
జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మ ండలంలోని ఆరేపల్లి గజ్జి సుజాత రమేష్, బిఆర్ఎస్ నాయకులు ఎస్సారెస్పీ మాజీ చైర్మన్ ఎండి మైనోద్దీన్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అంబరగొండ బాపురావు, బిఆర్ఎస్ గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి గజ్జి కుమార్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పోతుగంటి వసంతరావు, మాజీ వార్డ్ మెంబర్స్ కొండి తిరుపతి, ముష్క రాయకొమురు, కరట్లపల్లి రాములు బిఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఆరు గా ్యరెంటీలకు ఆకర్షితులై భూపాలపల్లి శాసనసభ్యులు సత్యనారాయణరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. చీ
ఆరేపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులకు భూపాలపల్లి శాసనసభ్యులు సత్యనారాయణరావు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కుర్రె ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దూడం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నాసిరకం సీసీ గ్రావెల్‌రోడ్లపై అధికారులు తనిఖీలు చేపట్టాలి



అశ్వాపురం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త.
మండలంలోని మల్లెలమడుగు గ్రామపంచాయతీలో 2022.23 సంవత్సరంలో నిర్మించిన సీసీ గ్రావెల్ రోడ్ల నిర్మాణాలపై క్వాలిటీ కంట్రోల్ విజిలెన్స్ అధికారులు తనిఖీలు చేపట్టాలని గ్రామ అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం మాజీ సర్పంచ్ సర్గం బాలనర్సయ్య ఆధ్వర్యంలో సమావేశమై మాట్లాడుతూ సీసీ రోడ్లు నాసిరకంగా నిర్మించారని, పాత గ్రావెల్ రోడ్లపై మెటల్ పోయకుండానే సీసీ నిర్మాణాలు చేశారని క్వాలిటీ కంట్రోలన అధికారులు తనిఖీలు చేసిన తర్వాతనే ఎం.బి చేసి బిల్లులు చెల్లించాలని కోరారు. అఖిలపక్ష సమావేశంలో ఎంపీటీసీ బేతం రామకృష్ణ సీపీఎం గ్రామ కార్యదర్శి దండి రాములు బొమ్మెరాత రామయ్య వేల్పుల నారాయణ సంపత్ పాల్గొన్నారు.

### నూతన బీజేపీ మండల అధ్యక్షుడిని సన్మానించిన మండలనాయకులు

దేవరుప్పుల, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :
దేవరుప్పుల మండల బీజేపీ అధ్యక్షునిగా కాసాని సత్తయ్య ఎన్నికైన సందర్భంగా ఆదివారం మండలకేంద్రంలోని భార్గవి గార్డెన్‌లో శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. జనగామ జిల్లా బీజేపీ నాయకులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ ఉపాధ్యక్షుడు దుబ్బ రాజశేఖర్‌గౌడ్, జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి చింత సృజన్‌కుమార్, మాజీ మండల అధ్యక్షుడు భాగాల నవీన్‌రెడ్డి, నాయకులు చారి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## రామాలయ గర్భగుడి తలుపులకు 2లక్షల రూపాయలు విరాళం ఫొటో



అశ్వాపురం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త.
మండలపరిధిలోని మొండికుంటలో నిర్మిస్తున్న శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ గర్భగుడి తలుపులకు గ్రామ వాస్తవ్యులు కొల్లు లింగారెడ్డి కుమారులు వెంకటరెడ్డి స్వర్గీయ శ్రీనివాసరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి ప్రవాస భారతీయుడు భాస్కర్‌రెడ్డి కుటుంబసభ్యులతో కలిపి 2లక్షల రూపాయలు విరాళం ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా దాతలకు ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## వీరభద్రస్వామి ఆలయానికి 6లక్షల విరాళం



కురవి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త
భద్రకాళి సమేత వీరభద్రస్వామి వారి ఆలయ అభివృద్ధి పనుల నిమిత్తం హైదరాబాద్‌లో నివాసం ఉంటున్న మరిపెడ మండలం వీరారం గ్రామానికి చెందిన డాక్టర్ కట్కూరి నరేందర్‌రెడ్డి-గీతలు అమెరికాలో వైద్యవృత్తిలో స్థిరపడ్డారు.
వారు ఆదివారం వారి కుమారుడు, కోడలు డాక్టర్ వివేక్‌రెడ్డి, డాక్టర్ ఇందిరాదేవి లతో కలసి ఆలయానికి వచ్చి రూ. 6లక్షలను విరాళంగా అందజేశారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.
స్వామివారి, అమ్మవారి కృప వారిపై ఉండాలని పండితులు అర్చన, అభిషేకాలు చేశారు. వారి వెంట మండల సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షుడు వై.సుధాకర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# పోలీస్ నిర్బంధాలను ఖండిస్తున్నాం

## -పౌరహక్కుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎల్.రవి



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: ఆదివాసీ గ్రామాల్లో పోలీస్ నిర్బంధాలను పూర్తిగా ఖండిస్తున్నామని పౌరహక్కుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎల్.రవి అన్నారు. ఆదివారం ఇల్లెందులో జరిగిన సీఎల్‌సీ జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రజాస్వామ్య యుతంగా పాలన కొనసాగిస్తామని చెప్పి నేడు అందుకు వ్యతిరేకంగా వ్యవహరిస్తుందని పేర్కొన్నారు. పూసపల్లి కుట్ర కేసుల పేరుతో గ్రామాల్లో పోలీసులు నిర్బంధాలను కొనసాగించడాన్ని జిల్లా కమిటీ ఖండిస్తూ తీర్మానం చేసినట్లు తెలిపారు. పోలీసులు అరెస్టు చేసిన నాయిని కొమరయ్య అలియాస్ కొండన్నను కోర్టులో రిమాండ్ చేయాలని కోరారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఆవిర్భవించిన యాభై సంవత్సరాలలో పౌర హక్కులు, ఆధిపత్య వర్గాల హింసకు వ్యతిరేకంగా పనిచేస్తుందని అన్నారు. పౌర హక్కుల సంఘం ఆవిర్భవించి యాభై వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా హైదరాబాద్‌లో మార్చి 9, 10 తేదీల్లో జరిగే పౌర హక్కుల సంఘం యాభై వసంతాల ముగింపు సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సభలో అనేక అంశాలపై వివిధ యూనివర్సిటీల ప్రొఫెసర్లు, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్‌రెడ్డి తదితర మేధావులు పాల్గొని ప్రసంగించనున్నారని తెలిపారు. ఈ సమావేశంలో సీఎల్‌సీ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు సింగు ఉపేందర్, రాయల సావెల్, పి.విప్లవ్‌కుమార్, కె.శ్రీనివాస్‌రావు, రమణ, ఉదయరాఘవేందర్ పాల్గొన్నారు.

# నో పర్మిషన్.. తోలకాలు ఫుల్..

## పట్టపగలే జెసిబిలతో చెరువు మట్టి తోలకాలు
## నాగులవంచ, జన్నాధపురంలో అక్రమంగా చెరువు మట్టి వ్యాపారం
## పట్టించుకోని అధికారులు



చింతకాని, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త: రాజు తలుకుంటే దెబ్బలకు కొదువేముంది అనే చందంగా అనుమతులు లేకుండా జోరుగా చెరువు మట్టిని అక్రమంగా తరలిస్తున్న పరిస్థితి మండల పరిధిలోని నాగులవంచ జగన్నాధపురంలో నెలకొంది. మండల పరిధిలోని నాగులవంచ గ్రామంలో రెడ్డి చెరువు జగన్నాధపురంలో తుమ్మలమ్మ చెరువులో ఏకంగా జెసిబి యాజమాన్యాలు కుమ్మక్కై మట్టి అమ్మకాలు జరుపుతున్నారు. మండల కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న చెరువులో అక్రమంగా జెసిపిల సాయంతో పట్టపగలే ట్రాక్టర్ల ద్వారా చెరువు మట్టి తోలకాలు జోరుగా సాగుతున్నా కాని అధికారులు కనీసం చలనం లేకుండా పోయిందని స్థానికులు మండి పడుతున్నారు. చెరువు మట్టి తోలాలంటే సంబంధించినటువంటి ఇరిగేషన్, రెవెన్యూ శాఖల నుంచి రైతుల అనుమతులు తీసుకోవాలి. ముందస్తుగా డిడిలు కట్టాలి. ఆ తర్వాత అనుమతులు వస్తాయి, ఇలాంటిది ఏమీ లేదు. నిబంధనలకు విరుద్ధంగా తోలకాలు జరిగాయి. అనుమతులు లేవు. నిబంధనలకు సైతం పాతాళానికి తొక్కి అదురు బెదురు లేకుండా అక్రమంగా కాసులకు మట్టి నమ్ముకుంటున్న దుస్థితి నెలకొంది. ఇంత జరుగుతున్నా కాని అధికారులు మాత్రం చలనం లేకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జగన్నాధపురం తుమ్మలమ్మ చెరువు నుంచి రైల్వే ట్రాక్ పేరుతో గ్రామాల్లో చెరువు మట్టిని అమ్ముకుంటున్నారని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. అదేవిధంగా గత మూడు రోజుల నుంచి నాగులవంచ రెడ్డి చెరువు నుంచి కూడా బోనకల్ మండలం ముష్టికుంట్ల, పాతర్లపాడు, నాగులవంచ గ్రామాల్లో రైతులకు మట్టి తోలకాలు జరుపుతున్నారని వారు తెలిపారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నత అధికారులు స్పందించి అక్రమ తోలకాలు నిలిపేయాలని, అక్రమంగా జెసిని యాజమాన్యాలు, ట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని పలువురు ముక్తకంఠంతో కోరుతున్నారు.

### అక్రమంగా తరలిస్తే చర్యలు తీసుకుంటాం
### ఇరిగేషన్ జెఈ సురేష్

చెరువుల నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా చెరువు మట్టి తోలకాలు జరిగితే ఖచ్చితంగా ఆ వారిపై చర్యలు తీసుకుంటామని ఇరిగేషన్ జెఈ సురేష్ హెచ్చరించారు. రెడ్డి చెరువులో అక్రమంగా తోలకాలు జరుగుతున్నాయనే విషయంపై వార్త వివరణ కోరగా నాగులవంచ రెడ్డి చెరువుకు ఎటువంటి అనుమతులు ఇవ్వలేదని, వెంటనే విచారించి తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# వైన్స్ ముందు యువకుల హల్‌చల్

## సినిమా షూటింగ్‌ను తలపించిన ఫైటింగ్



చింతకాని, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త: ఒకవర్గం పెళ్లికి, మరోవర్గం ఉప్పలమ్మ తల్లి భోజనం శుభకార్యాలకు హాజరయ్యేందుకు నాగులవంచకు వచ్చారు. గ్రామ శివారులోని సాయివైన్స్‌కు వెళ్లి మద్యం సేవించి ఇరువర్గాలకు చెందిన యువకులు ఒకరిపై ఒకరు రాళ్ళ రువ్వుకుని కర్రలతో దాడి చేసుకున్న ఘటన ఆదివారం నాగులవంచలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు బోనకల్ మండలం చొప్పకట్లపాలెం గ్రామానికి చెందిన కొందరు నాగులవంచలో శుభ కార్యానికి హాజరవుతున్న క్రమంలో అదే సమయంలో కొణిజర్ల గ్రామానికి చెందిన బెస్త కులస్తులు కొందరు నాగులవంచలో ఉప్పలమ్మ తల్లి భోజనానికి హాజరయ్యేందుకు వచ్చారని దీంతో ఇరువర్గాలకు సంబంధించిన వారు గ్రామ శివారులో ఉన్నటువంటి సాయికృష్ణ వైన్స్ దగ్గరకు మద్యం తాగడానికి వెళ్లారు. ఈ క్రమంలో ఆ వర్గం వారికి, ఈ వర్గం వారికి మాటా మాట పెరిగి ఇరువర్గాలకు ఘర్షణకు దిగారు. రాళ్లు, కర్రలతో కొట్టుకున్నారు. సినిమా షూటింగ్ తలపించేలా జరిగింది. ఈ ఘర్షణలో కొందరు యువకులు గాయపడ్డారు. ఈ సమాచారం తెలుసుకున్న చెదరగొట్టి వివాదాన్ని సద్దుమణిగేలా చేశారు.




## పట్టభద్రులు తప్పనిసరిగా ఓటు నమోదు చేసుకోవాలి



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: పట్టభద్రులు తప్పనిసరిగా తమ ఓటును నమోదు చేసుకోవాలని భారాస రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల రాకేష్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఆదివారం పట్టణంలోని ఏక్తాహౌస్‌లో ఏర్పాటైన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి ఖమ్మం-నల్గొండ-వరంగల్ ఉప ఎన్నికల సందర్భంగా ఓటు నమోదు చేసుకోని వారు తప్పని సరిగా తమ ఓటును నమోదు చేసుకోవాలని అన్నారు. ఆన్‌లైన్ ఓటు నమోదు ప్రక్రియ ఫిబ్రవరి 6వ తేదీతో ముగిసినప్పటికీ ఆఫ్‌లైన్ దరఖాస్తుకు మార్చి 14వ తేదీ వరకు అవకాశం ఉందని తెలిపారు. ఓటు నమోదు చేసుకునే వారు ఆధార్‌కార్డు, డిగ్రీ పట్టా తదితర నిర్దేశించిన ధృవపత్రాలను స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో అందజేయాలని తెలిపారు. మేధావులు మౌనంగా ఉంటే ఎన్నో అనర్థాలకు ఆస్కారం ఉంటుందనే విషయాన్ని పలుమార్లు రుజువైందని అటువంటి పట్టభద్రులు ఓటు నమోదుచేసుకుని సరైన నాయకుడిని ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. పల్లా రాజేశ్వర్‌రెడ్డి జనగామ ఎమ్మెల్యేగా ఎన్నికైన నేపథ్యంలో ఎమ్మెల్సీకి రాజీనామా చేయడంతో ఈ ఉప ఎన్నికలు వచ్చాయని ఈ ఎన్నికల్లో అధికార పార్టీ అభ్యర్థికి కాకుండా సమస్యను ఎత్తిచూపే ప్రతిపక్ష పార్టీ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని అన్నారు. పట్ట భద్రులు తప్పనసరిగా తమ ఓటుహక్కును కలిగిఉండేలా దరఖాస్తు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే బాణోత్ హరిప్రియనాయక్‌త, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యుల్లో రాజకీయ చైతన్యం రావాలి



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: కుల మతాలకు అతీతంగా అనునిత్యం సమాజ సేవ చేస్తున్న ఆర్యవైశ్యుల్లో రాజకీయ చైతన్యం రావాలని కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘాల మాజీ అధ్యక్షుడు కొదుమూరి దయాకర్ పిలుపునిచ్చారు. ఆదివారం ఏర్పాటైన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమాజ సేవలో ఆర్యవైశ్యులు రాణిస్తున్నప్పటికీ రాజకీయంగా రాణించలేకపోతున్నట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటులో ఆర్యవైశ్యులు కీలక పాత్ర పోషించారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్యవైశ్యులకు ఎమ్మెల్సీ, నామినేటెడ్ పోస్టులను కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. రాజకీయ పార్టీలు ఆర్యవైశ్యుల పట్ల చిన్నచూపు చూస్తున్నాయని అన్నారు. ఆర్యవైశ్యుల్లో ఇప్పటికైనా రాజకీయ చైతన్యం రావాలని అందుకు రాజకీయాల్లో క్రియాశీలక భూమిక పోషించాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, పార్టీ గెలుపుకు కృషి చేసిన కల్వ సుజాతను ప్రభుత్వం గుర్తించి సముచిత స్థానం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఆర్యవైశ్యులు ఐక్యంగా ముందుకు సాగాలని సంఘం బలోపేతానికి సంఘం సభ్యుల సమస్యల పరిష్కారానికి అందరం కృషి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొదుమూరి కోటేశ్వర్‌రావు, సంఘం మండల అధ్యక్షుడు గౌరిశెట్టి కృష్ణ, నాళ్ళ బాను, ఉమాశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నాళ్ళు ఈ నిరీక్షణ...?

ఖననం చేయడానికి కాస్త జాగ కల్పించరా...-ఏళ్ళు గడుస్తున్నా స్మశానవాటిక స్థలం లేక వివక్షతకు గురవుతున్న ఎస్సీలు...
పేదల మనోభావాలపై కన్నీటి కరువు...హిందూ స్మశానవాటిక ఉన్నా అక్కరకు రాని చుట్టం అన్న చందం
ఎస్సీలు చనిపోతే కాల్వ గట్టు, ముళ్ళ పొదలు, చివరకు ప్రభుత్వ పాఠశాల ప్రహరీగోడ ప్రక్కనే ఖననం చేసుకునే దుస్థితి...
పంచాయతీ పరిధిలో ప్రభుత్వ భూమి ఉన్నా నిరుపయోగమే...కనికరించని పాలకులు, ప్రభుత్వ అధికారులు

*కొణిజర్ల, ఫిబ్రవరి25,ప్రభాతవార్త:* స్మశానవాటికకు స్థలం లేక మనిషి చనిపోతే ఖననం చేసుకోవడానికి కనీసం గజం జాగ కూడా లేక వివక్షతకు గురవుతున్న ఎస్సీల దీనస్థితిపై ప్రభాతవారనత ప్రత్యేక కథనం. మండల పరిధిలోని చిన్న మునగాల గ్రామంలో ఏళ్ళు గడుస్తున్నా ఎస్సీలకు ప్రత్యేకించి స్మశానవాటిక లేక నానా ఇక్కట్లు పడుతున్నారు. ఎవరైనా





పేదోడు చనిపోతే ఆ శవాన్ని కనీసం గౌరవంగా ఖననం చేసుకునే చోటు లేక కాల్వ గట్లు, ముళ్ళపొదలు చివరికి ప్రభుత్వ ప్రహరీగోడ ప్రక్కన అప్పటికప్పుడు శుభ్రం చేసుకొని తన తల్లి, తండ్రి, కొడుకుకు ఇంతటి కర్మ వచ్చిందా అని కన్నీళ్ళు కారుస్తూ పాతిపెట్టుకునే దారుణ పరిస్థితులు ఏళ్ళ తరబడి వెంటాడుతూ వివక్షతకు గురవుతున్నారు. స్థానిక గ్రామపంచాయతీలో ప్రభుత్వం వారు హిందూ స్మశానవాటికను నిర్మించగా అది కేవలం హిందువులు వరకే పరిమితమై ఎస్సీలకు మాత్రం అక్కరకు రాని చట్టం అన్న చందంగా ఉంది. ఇదిలా ఉండగా మునగాల రెవిన్యూ పరిధిలోని కొంత ప్రభుత్వ భూమి ఉన్నా, ప్రభుత్వం పర్యవేక్షణ లేక అన్యాక్రాంతమై కనీసం ప్రభుత్వ అధికారులు సైతం ట్టి భూమిని పలానా చోట ఉందని గుర్తించే పరిస్థితి కరువు. ఈ విషయమై ఎస్సీ కులాల వారు, అనేకసార్లు వివిధ గ్రామ సభల్లో జిల్లా కలెక్టర్కు వినతిపత్రాలు ద్వారా తమ గోడు వినిపించి నిర్మించినా సమస్యకు పరిష్కారం చేపలేదని ఆవేదన వ్యక్తం చేస్తూ గ్రామంలో కనీసం 300 పైచిలుకు ఎస్సీ కుటుంబాలు ఉన్నా, స్మశానవాటిక సమస్యను పరిష్కరించడంలో నాయకులు, ప్రభుత్వ అధికారులు కనీస చొరవ చూపలేదని వాపోతున్నారు. ఇప్పటికైనా నాయకులు, ప్రభుత్వ అధికారులు స్పందించి చనిపోతే గౌరవంగా పాతిపెట్టుకునే విధంగా ప్రభుత్వ భూమిని కేటాయించి ఆదుకోవాలని పలువురు గ్రామస్థులు కోరుతున్నారు.

## రైతాంగాన్ని ఆదుకోవడంలో కాంగ్రెస్ విఫలం :కృష్ణానాయక్

### - పార్లమెంట్ ఎన్నికల్లో తప్పదు తగిన శాస్తి

*గరిడేపల్లి, ఫిబ్రవరి 25 (ప్రభాతవార్త*

రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రైతులను ఆదుకోవడంలో పూర్తిగా విఫలమైందని మండల బిఆర్ఎస్ అధ్యక్షులు గుగులోతు కృష్ణానాయక్ విమర్శించారు. గరిడేపల్లిలో ఆయన విలేకరులతో మాట్లాడుతు అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులను అన్ని విధాల ఆదుకుంటామని చెప్పి ఇప్పుడు వందరోజులైనా కాలేదు అప్పుడే మామీద విమర్శలు చేస్తున్నారని పేర్కొనటం విడ్డూరంగా ఉందన్నారు. రైతులకు రైతుబంధు అందించే విషయంలో, ప్రస్తుతం వేసిన పంటలకు సాగు నీరందించే విషయంలో పాలకులు పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి తన సొంత నియోజకవర్గానికి సాగునీరు,తాగునీరు అందించే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. గత బిఆర్ఎస్ పాలనలో నాగార్జున సాగర్ జలాశయంలో 490 నీటిమట్టం ఉన్నప్పటికి చివరి భూములకు నీరందించి పంటలను కాపాడిన విషయం రైతులకు తెలుసన్నారు. ప్రస్తుతం సుమారు 518 అడుగుల నీటిమట్టం ఉన్నప్పటికి ఎడమ కాలువకు నీర్వటం లేదన్నారు. సాగర్ నీటిని విడుదల చేయకుండా పంటలను ఎండబెట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. గత ప్రభుత్వంలో కెసిఆర్ రైతులను రాజు లాగా చూడాలన్న ధ్యేయంతో పనిచేసి చూపించారని తెలిపారు. కెసిఆర్ పాలనలో గ్రామాల్లో చెరువులు నీటితో నిండి కళకళలాడాయని, నాణ్యమైన విద్యుత్ అందించడమే కాకుండ రైతులకు పెట్టుబడి సాయాన్ని పట్టుదలతో అందించి రైతులకు నిరంతరం అండగా ఉన్నారని తెలిపారు. ఇప్పుడు రైతులకు పెట్టుబడి సాయం అందక, నాణ్యమైన విద్యుత్ లేక భూగర్భజలాలు అడుగంటి రైతులు ఇబ్బంది పడుతున్నా పట్టించుకునే నాథుడే లేకుండాపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ రైతు పక్షపాతి అని ఆయన సారథ్యంలో తెలంగాణలో టన్నుల కొద్ది ధాన్యం పండించేవిధంగా చర్యలు తీసుకున్న ఏకైక నాయకుడు కెసిఆర్ అని తెలిపారు. రాష్ట్రంలో కరెంటు ఉత్పత్తి లేకపోవడంతో ప్రజల అవసరాలకోసం పక్క రాష్ట్రాల్లో కొనుగోలు చేసి ప్రజలకు,రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండ కరెంటు సరఫరా చేసిన ఘనత కెసిఆర్కే దక్కుతుందన్నారు. నల్లగొండ జిల్లా దామరచర్ల వద్ద యాదాద్రి థర్మల్ విద్యుత్ ప్రాజెక్టును నిర్మించిన విషయాన్ని ప్రజలు మరిచిపోలేదని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతాంగానికి సాగునీటిని, ప్రజలకు తాగునీటిని అందించాలని లేనిపక్షంలో వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్పార్టీకి ప్రజలు తగినవిధంగా బుద్దిచెప్తారని ఆయన హెచ్చరించారు.

## 35 క్వింటాళ్ళ పిడిఎస్ బియ్యం రవాణా చేస్తున్న నలుగురు నిందితుల అరెస్ట్

### జిల్లా వ్యాప్తంగా ముమ్మర తనిఖీలతో అక్రమార్కుల ఆట కట్టిస్తున్న జిల్లా పోలీసులు

*నల్లగొండ అర్బన్, ప్రభాతవార్త:* ప్రజా సంక్షేమం దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం పేదలకు అందిస్తున్న పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా చేస్తూ పేద ప్రజలకు అందకుండా పక్కదారి పట్టిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని జిల్లా ఎస్పి చందనా దీప్తి ఆదివారం యస్పి ఆదేశాల మేరకు నమ్మదగిన సమాచారం మేరకు నల్లగొండ జిల్లా టాస్క్ ఫోర్స్ టీం నకిరేకల్, తిప్పర్తి పోలీస్ స్టేషన్ల సిబ్బంది సమన్వయంతో తాటికల్ గ్రామంలో సురారపు పిచ్చయ్య ఇంట్లో అక్రమ నిల్వ ఉంచిన 22 బస్తాలలో 10 క్వింటాల్ పిడిఎస్ బియ్యం, తిప్పర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో గల మామిడాల స్టేజ్ వద్ద నుండి బోలేరో వెహికల్ ద్వారా అక్రమ రవాణా చేస్తున్న మొగిలి ఉపేందర్, మొగిలి నాగరాజు,సాయి కుమార్ల నుండి 50 బస్తాలలో 25 క్వింటాల్ పిడిఎస్ బియ్యం బొలేరో వెహికల్ను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ఈసందర్భంగా యస్పి చందన దీప్తి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వివిధ రకాల చట్టవ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలైన గంజాయి, జూదం, బెట్టింగ్, అక్రమ పిడిఎస్ రైస్ రవాణా లాంటి వాటిని అరికట్టేందుకు నిరంతరం నిఘా పెడుతూ స్పెషల్డ్రైవ్లు చేస్తూ విస్తృత స్థాయిలో దాడులు నిర్వహిస్తున్నామన్నారు. ఇలాంటి నేరాలు అలవాటుగా చేస్తున్న వారిపై పిడి యాక్ట్ చట్టం నమోదు చేస్తామని అన్నారు. అక్రమ వ్యాపారులకు అడ్డుకట్ట వేయడం కోసం నిరంతరం స్పెషల్డ్రైవ్లు నిర్వహిస్తామని అన్నారు.




## ఉపాధ్యాయుల సమస్యలపై మంత్రివర్గ ఉపకమిటీ ఏర్పాటుపై హర్షం

*దమ్మపేట ఏజెన్సీ, ఫిబ్రవరి 25, (ప్రభాతవార్త:*



ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి 317 జీవో పై మంత్రి వర్గ ఉప కమిటీ ఏర్పాటు చేయడం హర్షనీయమని టిఇఎ గురుకులం రాష్ట్ర అధ్యక్షులు ఎస్. శ్యామ్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులకోసం ప్రమోషన్లు, బదిలీలకై జీవో నెంబర్ 317 పై వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ చైర్మన్గా, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్లను సభ్యులుగా రాష్ట్ర ప్రభుత్వం మంత్రి వర్గ ఉప కమిటీని ఏర్పాటు చేయడం హర్షనీయమని అన్నారు. ఈ కమిటీ ఏర్పాటు పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. 317 బాధిత ఉద్యోగ ఉపాధ్యాయుల నుండి సలహాలు, సూచనలు స్వీకరించి న్యాయం జరిగేలా చూడాలని కోరారు. అలాగే పార్లమెంట్ ఎలక్షన్ కోడ్ రాకముందే గురుకుల ఉద్యోగులకు ప్రమోషన్లు, బదిలీలు చేపట్టాలని, ఆ తరువాతే కొత్త నియామకాలు చేపట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## లక్ష్మణరావును పరామర్శించిన ఎమ్మెల్యే జారె



*దమ్మపేట, ఫిబ్రవరి 25 (ప్రభాతవార్త:*

మండల పరిధిలోని లింగాలపల్లి గ్రామానికి చెందిన కోర్స లక్ష్మణరావుకు ఇటీవల యాక్సిడెంట్ కాగా అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ ద్వారా ఖమ్మం హాస్పిటల్లో చికిత్స పొంది స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం లక్ష్మణరావును కుటుంబాన్ని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పరామర్శించి ఆరోగ్య వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## 317 జీవో సవరణతో..ఉద్యోగుల ఇబ్బందులు తొలగింపు

*మిర్యాలగూడ,ఫిబ్రవరి 25 (ప్రభాతవార్త*

గత ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 317తో నష్టం వాటిల్లి సుదూర ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తూ ఇబ్బందులు పడుతున్న ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం, 317 జీవో సవరణ కోసం వైద్యఆరోగ్య శాఖమంత్రి దామోదర్ రాజనర్సింహ్మా చైర్మన్గా, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్బాబుల అధ్వర్యంలో కమిటి వేయడం పట్ల బంజారా ఉద్యోగుల సంఘం హర్షం వ్యక్తం చేస్తుందని బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ మాలోతు దశరథనాయక్ తెలిపారు. ఆదివారం విలేకర్లతో ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల అభిప్రాయం తీసుకోకుండానే ఏకపక్షంగా తీసుకొచ్చిన జీవోతో ఉద్యోగ, ఉపాధ్యాయులు తీవ్ర అవస్థలకు గురై ఆత్మహత్యలు చేసుకున్నారని, అయినప్పటికీ అనాటి ప్రభుత్వం పట్టించుకోలేదని పేర్కొన్నారు. దీంతో రెండేళ్ళ నుంచి ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. 317 జీఓ సవరణ, సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన కమిటి వెంటనే ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల అభిప్రాయం తీసుకొని సమస్యను వెంటనే పరిష్కరించాలన్నారు. 317 జీవో ద్వారా ఇతర ప్రాంతాలకు అకస్మికంగా బదిలీ అయిన వారికి వారి అభిప్రాయం ప్రకారం సొంత జిల్లాలు కేటాయించాలని కోరారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావాల్సిన మూడు డిఏలను ఉగాది నాటికి ఇవ్వాలని, పిఆర్సి కమిటి రిపోర్టును వెంటనే తెప్పించి అమలు చేయాలన్నారు. ఈ సమావేశంలో గోపి, మక్లానాయక్, సైదానాయక్, లాలు, శ్రీను, రమేష్, చీనానాయక్, హరి, కోట్యానాయక్ పాల్గొన్నారు.

# నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలి...

**కారేపల్లి, ఫిబ్రవరి 25, (ప్రభాతవార్త) :**
నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని టీఎస్‌యుటీఎఫ్ జిల్లా కార్యదర్శి డిఎస్ నాగేశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి బి మంగీలాల్‌లు ఆదివారం డిమాండ్ చేశారు. కవి కృష్ణారావు అధ్యక్షతన జరిగిన కారేపల్లిలో జరిగిన మండల కమిటీ సమావేశంలో వారు మాట్లాడుతూ... ఉద్యోగ ఉపాధ్యాయులకు నష్టదాయకంగా ఉన్న నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టి పాత పెన్షన్ విధానం అమలు కోసం ఉత్తర్వులు ఇవ్వాలని, పిఎఫ్ఆర్డఏ బిల్లు రద్దు చేసి దేశవ్యాప్తంగా పాత పెన్షన్ అమలు కోసం కేంద్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ఉద్యోగ ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను



అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న మూడు డీఏ (కరవుభత్యం) లను వెంటనే విడుదల చేయాలని, మెరుగైన పీఆర్సీ అమలు చేయాలని కోరారు. గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న సీఆర్టీల మినిమం టైం స్కేల్ ఇవ్వాలని, వారి సర్వీస్‌ను క్రమబద్ధీకరించాలని, సర్వశిక్ష, కేజీబీవీ, గురుకులాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన 2నెలల వేతనాలను వెంటనే చెల్లించాలన్నారు. మినిమం టైం స్కేల్ అమలు చేయాలని, ఉద్యోగాలను రెగ్యులర్ చేయాలని, హెల్త్ కార్డులు మంజూరు చేయాలని కోరారు. పాఠశాలల్లో స్కావెంజర్లను నియమించాలని, నిలిచిపోయిన పదోన్నతులు, బదిలీలు పూర్తి చేయాలని, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించుటకు తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదే విధంగా భోజన రేట్లు పెంచి, బకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు. 317జీవో అమలు వల్ల స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులకు త్వరగా న్యాయం చేయాలని, స్పౌజ్ బదిలీలు చేపట్టాలని, ఉద్యోగ ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని, పాఠశాలలో ఖాళీల భర్తీకి మెగా డిఎస్సీ నిర్వహించాలని కోరారు. ఈ సమావేశంలో మండల కమిటీ సభ్యులు బి సూర్య, ఎం నాగేశ్వరరావు, ఆర్ నాగలక్ష్మి, శిరీష, పి రామారావు, హెచ్ భాస్కర్, ఎన్ రామకృష్ణ, కె గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.




## వెంకటేశ్వర్లుకు పలువురు నాయకులు నివాళి



**కారేపల్లి,ఫిబ్రవరి 25, (ప్రభాతవార్త) :**
జక్కుల వెంకటేశ్వర్లు దశదిన కర్మలు మండల పరిధిలోని స్వగ్రామమైన తొడితలగూడెం గ్రామంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సింగరేణి మండలం బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పెద్దబోయిన ఉమాశంకర్ బాబాయ్ జక్కుల వెంకటేశ్వర్లు ఇటీవల మృతి చెందగా వారి స్వగ్రామంలో దశదినకర్మలు నిర్వహించారు. పలువురు నాయకులు పాల్గొని జక్కుల వెంకటేశ్వర్లు చిత్రపటానికి పూలమాలలు వేసి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. నివాళులర్పించిన వారిలో మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్లు, లాయర్ సత్యనారాయణ, నాగిరెడ్డి, నామ సుధాకర్, రామచందర్, సింగరేణి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పెద్దబోయిన ఉమాశంకర్, బండారి మోహన్‌రావు, ఎట్టి బాబు, పెద్దబోయిన శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# చిరు రైతులు సొరకాయల సాగుపై ఆసక్తి

### తక్కువ పెట్టుబడి అధిక ఆదాయం

**కారేపల్లి, ఫిబ్రవరి 25, (ప్రభాతవార్త) :**
ఇటీవల కాలంలో కూరగాయల ధరలు అధికం కావడంతో చిరు రైతులు సొరకాయలు, ఆకుకూరల సాగుపై ఆసక్తి కనబరుస్తున్నారు. స్వల్ప పెట్టుబడి అధిక ఆదాయం రావడంతో పాటు త్వరితగతిన కొనుగోల్లు జరుగుతుండడంతో చిరు రైతులు వేసవికాలంలో కూరగాయల సాగుతల వైపు మొగ్గు చూపెడుతున్నారు. మండల కేంద్రమైన కారేపల్లి గ్రామంతో పాటు ఇల్లందు ఖమ్మం పట్టణాలు స్వల్ప దూరంగా ఉండటంతో రైతుల విక్రయాలకు ఏలాంటి ఇబ్బందులు లేకపోవడంతో మండల పరిధిలోని తులసియాతండా



రాహూజితండా కారేపల్లి క్రాస్ రోడ్డు బజ్జతండా గ్రామాల్లో రైతులు అధికంగా సాగు చేస్తున్నారు. కారేపల్లి మండల పరిధిలోని పలువురు రైతులు అనేక రకాల కూరగాయ పంటలను సాగు చేసి లబ్ది పొందుతున్నారు. ఇదే క్రమంలో కారేపల్లి క్రాస్ రోడ్డుకు చెందిన పురం నారాయణ అనే



రైతు పలు రకాల కాయగూరల సాగు చేపట్టారు. దీనిలో భాగంగా సొరకాయ సాగు చేపట్టి లబ్ది పొందుతున్నారు. ఈ రైతును ఆదర్శంగా తీసుకున్న పలువురు సొరకాయ పంట సాగును ముమ్మరంగా చేపట్టారు.

## అకాడమీ చైర్మన్‌గా శ్రీనివాసరెడ్డి నియామకం పట్ల మండల నాయకులు హర్షం

**కారేపల్లి,ఫిబ్రవరి 25, (ప్రభాతవార్త) :**



తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్‌గా టియుడబ్ల్యుజే(ఐజేయు) నేషనల్ కమిటీ సభ్యులు కె శ్రీనివాస్‌రెడ్డిని తెలంగాణ ప్రభుత్వం ప్రెస్ అకాడమీ చైర్మన్ నియమించడం పట్ల కారేపల్లి మండల టీయుడబ్ల్యుజే ఐజేయు నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆదివారం కారేపల్లి మండల కేంద్రంలో నాయకులు మాట్లాడుతూ.... శ్రీనివాస్‌రెడ్డి హయాంలో వర్కింగ్ జర్నలిస్టులకు న్యాయం జరుగుతుందని, ప్రభుత్వంతో సంప్రదించి అర్హులైన వారికి ఇళ్ళు, ఇండ్ల స్థలాలు అందజేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీయుడబ్ల్యుజే ఐజేయు నాయకులు కొండపల్లి వెంకటేశ్వర్లు, ఏపూరి లక్ష్మీనారాయణ, ముక్క వెంకటేశ్వర్లు, కొత్తూరు శ్రీనివాస్, తేళ్ళ శ్రీనివాస్‌రావు, చిన్ని ప్రవీణ్, జంగ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## విజయ సంకల్ప యాత్రను జయప్రదం చేయండి...



**కారేపల్లి,ఫిబ్రవరి 25, (ప్రభాతవార్త) :**
విజయ సంకల్ప యాత్రను జయప్రదం చేయాలని వైరా అసెంబ్లీ కన్వీనర్ నెల్లూరు కోటేశ్వరరావు ఆదివారం కోరారు. మండల కేంద్రమైన కారేపల్లిలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... బీజేపీ అదినాయకత్వం చేపట్టిన విజయ సంకల్ప బస్సు యాత్ర కాకతీయ క్లస్టర్ పరిధిలో భద్రాచలం నుండి ములుగు వరకు జరగనుందన్నారు. ఇందులో భాగంగా ఈ నెల 27వ తేదీ సాయంత్రం మండల కేంద్రమైన కారేపల్లికి బస్సు యాత్ర చేరుకుంటుందని, ప్రజలు విజయవంతం చేయాలని కోరారు. యాత్రకి రాష్ట్ర అధ్యక్షుడు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు లక్ష్మణ్‌తోపాటు ఇతర రాష్ట్ర నాయకత్వం రానుందన్నారు. పార్టీ నాయకులు , కార్యకర్తలు, అభిమానులు, రామభక్తులు అధిక సంఖ్యలో హాజరైయాత్ర విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల సీనియర్ నాయకుల తురక నారాయణ, ప్రదీప్, శ్రీను, మల్లేష్, విజయ, జ్యోతి, నవీన్ జిత్ర నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## గోగువారిగూడెంలో విగ్రహా ప్రతిష్ఠ

**మిర్యాలగూడరూరల్, ఫిబ్రవరి 25 (ప్రభాతవార్త)**
గోగువారిగూడెం గ్రామంలో ఈనెల 26 నుంచి శ్రీముత్యాలమ్మ విగ్రహ ప్రతిష్ఠ పూజలు ప్రారంభిస్తున్నట్లు అలయ కమిటి సభ్యులు తెలిపారు. గ్రామంలో శ్రీ కనకదుర్గా, మహాలక్ష్మి,మహాసరస్వతి, గణపతి, సుబ్రమణ్యేశ్వర, నవగ్రహ సహిత శ్రీముత్యాలమ్మ అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్టిస్తున్నట్లు పేర్కొన్నారు.

## శ్రీదాసాంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన రాందాస్‌నాయక్



**వైరా, ఫిబ్రవరి25, (ప్రభాతవార్త):**
వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్‌నాయక్ దాసాంజనేయ స్వామి దేవాలయంలో ఆంజనేయస్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయ కమిటీ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నదానం ప్రారంభించారు. మహా అన్నదాన కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, పురపాలక సంఘం చైర్మన్ సూతకాని జైపాల్, పాలేటి నర్సింహారావు, పొదిల హరినాథ్, శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పమ్మి అశోక్, బోళ్ల గంగారావు, ఆది ఆనందరావు, మిట్టపల్లి నాగేశ్వరరావు, పదిమల పుష్పలత, రాజశేఖర్, చెరుకూరి కిరణ్, శ్రీధర్, ఏదునూరి శ్రీను, వాంకుడోతు బీక్యా, తోటకూర గోపి, శరత్‌చౌదరి, తేజావత్ స్వామి, మున్నాయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లు సంస్మరణ సభలో మండల నాయకులు



**కారేపల్లి,ఫిబ్రవరి 25, (ప్రభాతవార్త) :**
తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సోదరుడు మల్లు వెంకటేశ్వర్లు సంస్మరణ కార్యక్రమానికి కారేపల్లి మండల కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులు హాజరైనారు. వైరా మండలం స్నానాల లక్ష్మీపురంలో జరిగిన మల్లు వెంకటేశ్వర్లు సంస్మరణ కార్యక్రమానికి వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్‌తో కలిసి కారేపల్లి మండల నాయకులు పాల్గొని మల్లు వెంకటేశ్వర్లు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కారేపల్లి సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, డైరెక్టర్ బానోత్ హీరాలాల్, నాయకులు బానోత్ రామ్మూర్తి, మేదరి వీరప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.

# ఫుట్‌పాత్ వ్యాపారుల సమస్యలు పరిష్కరిస్తా :ఎమ్మెల్యే రాఘమయి




సత్తుపల్లి, ఫిబ్రవరి 25, (ప్రభాతవార్త): పట్టణంలోని ఫుట్‌పాత్ వ్యాపారులకు అండగా ఉంటూ వారి సమస్యలు పరిష్కరిస్తానని ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్ అన్నారు. ఆదివారం సత్తుపల్లి పట్టణంలోని ఫుట్‌పాత్ వ్యాపారుల సంఘం ఏఐటియుసి సర్వ సభ్య సమావేశం ఆ సంఘం అధ్యక్షుడు కంభంపాడు సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది. సత్తుపల్లి పట్టణంలోని ఫుట్‌పాత్ వ్యాపారులు గత ఎన్నికల్లో తనకు అండగా ఉన్నారని అటువంటి వారికి ఎల్లవేళలా ఉండగా ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బ్యాంకుల ద్వారా రుణాలు కల్పించడానికి బ్యాంకు మేనేజర్లతో మాట్లాడుతామని, రుణాలు తీసుకున్న వారు సకాలంలో చెల్లించి కొత్త వారికి అవకాశం కల్పించాలన్నారు. సిపిఐ జి జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ మాట్లాడుతూ ఫుట్‌పాత్ వ్యాపారులకు ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని వారి యొక్క సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. అలాగే ప్రభుత్వం జనరల్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, మున్సిపాలిటీ నుండి, పోలీసుల నుండి వారికి తగు విధంగా సమస్యల పరిష్కరించాలని వివరించారు. ఫుట్‌పాత్‌వ్యాపారుల న్యాయమైన సమస్యలు పరిష్కారానికి తనతోపాటు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వ్యాపారుల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్ హామీ ఇచ్చారు. మీ వ్యాపారాలను వాహనదారులకు, పాదాచారులకు ఇబ్బందులు లేకుండా చేసుకోవాలని సూచించారు.

ఈ సందర్భంగా పట్టణంలో ఫుట్ పాత్ వ్యాపారులు మోటార్ సైకిళ్లతో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా. మట్టా దయానంద్ విజయ్ కుమార్, బీసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజలరాణి, సత్తుపల్లి ఎస్ఐ రాజు, ఫుట్‌పాత్ వ్యాపారుల సంఘం అధ్యక్షులు కంభంపాడు సత్యనారాయణ,కార్యదర్శి చీపు రామారావు, కోశాధికారి ప్రభాకర్, మహిళా సమాఖ్య డివిజన్ నాయకులు ఎస్‌కె రంజాన్‌బీ, వెంకమ్మ, రామకలక్ష్మీ, చీఫ్ సురేష్, పూల మధు, కుమారి, శ్రీను, రాజా, తులసమ్మ, కృష్ణ, రాంబాబు, ఆది, సురేష్, అంజిబాబు, సూరిబాబు, జ్యోతి, రమణ, దయామణి, అమరయ్య, ప్రసాద్, బాషా, 400 మందికి పైగా ఫుట్‌పాత్ వ్యాపారులు పాల్గొన్నారు.

# జాబ్‌మేళా ఏర్పాట్లను పరిశీలించిన అదనపు కలెక్టర్

నల్లగొండ అర్బన్, (ప్రభాతవార్త): గాంధీ యూనివర్సిటీ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో కోమటిరెడ్డి ప్రతీక్‌రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళాకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్‌పాటిల్ అన్నారు. ఆదివారం నల్లగొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, ఎంజి యూనివర్సిటీ వైస్ చాన్సలర్ గోపాల్‌రెడ్డి, ప్రతీక్‌రెడ్డి ఫౌండేషన్ సీఈఓ ఎంవి గోనారెడ్డితో కలిసి ఎంజి యూనివర్సిటీలో మెగా జాబ్‌మేళా ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిరుద్యోగ యువతీ, యువకులు ఈ జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ కోటేశ్వర్‌రావు, జెడ్పి డిప్యూటీ సీఈఓ శ్రీనివాస్‌రావు, నల్లగొండ పట్టణ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు గుమ్ముల మోహన్‌రెడ్డి, ఎంజియు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ అల్వాల రవి, ప్లేస్మెంట్ అధికారి డాక్టర్ వై.ప్రశాంతి, టాస్క్ మేనేజర్ ప్రదీప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# యువత స్వయం ఉపాధి రంగాల్లో రాణించాలి: ఎమ్మెల్యే వీరేశం

చిట్యాల రూరల్, , (ప్రభాతవార్త): యువత స్వయం ఉపాధి రంగాలను ఎంచుకొని వ్యాపారంలో రాణించాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పిలుపునిచ్చారు. చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన రెడపాక చంద్రశేఖర్ ఆ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మతల్లి బఫింగ్ ప్లేట్స్, గ్లాసెస్, టిఫిన్ ప్లేట్స్ దుకాణాన్ని ఆదివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు ఉపాధి కల్పనకు అవసరమైన పథకాలను అమలు చేయనుందని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగాలకే నిరుద్యోగులు ప్రైవేట్ రంగంలోని ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకుంటే ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి అవకాశముందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనర్సింహా, గ్రామశాఖ అధ్యక్షులు నమ్ముల విజయ్‌కుమార్ గౌడ్, ఎంపిటిసి దుబ్బ పద్మ కుమారస్వామి, నాయకులు రెడపాక రాములు, బండ కిష్టయ్య, శివశెట్టి గౌరయ్య, కామాటి లింగయ్య, దోర్నాల రామచంద్రం, గోపగోని నర్సింహ్మ, చెరుకు స్వామి, బండ లింగస్వామి, బుస్సు మధుసూదన్, అన్నెబోయిన రమేష్, బత్తుల సత్తయ్య, రెడపాక యాదయ్య, మిద్దెల మధు, షేక్ అసద్ అలీ, బడే రవి, జవాజి మహేష్, బుస్సు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి మూడోమారు అధికారంలోకి రావడం ఖాయం

బిజెపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్‌రెడ్డి

డిండి,ఫిబ్రవరి 25,(ప్రభాతవార్త): కేంద్రంలో ప్రధాని నరేంద్రమోదీ ఆధ్వర్యంలో బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి రావడం తథ్యమని బిజెపి నల్లగొండ జిల్లా పార్టీ అధ్యక్షులు నాగం వర్షిత్‌రెడ్డి ధీమా వ్యక్తంచేశారు.ఆదివారం డిండి మండలకేంద్రంలో బిజెపి మండలపార్టీ అధ్యక్షులు వానం నరేందర్‌రడ్డి అధ్యక్షతన ఈజె గార్డెన్ ఫంక్షన్‌హాల్‌లో జరిగిన బిజెపి మండలస్థాయి సమావేశానికి వర్షిత్‌రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 28న నల్గొండ పార్లమెంట్ పరిధిలో నిర్వహిస్తున్న విజయసంకల్పయాత్ర డిండి మండల కేంద్రంలో ప్రారంభం అవుతుందని, దేశంలో మరోమారు నరేంద్రమోదీ పాలనకు బాటలు వేసే విధంగా ప్రజలను ప్రభావితం చేసే విధంగా కార్యక్రమాన్ని విజయవంతం చెయాలని పిలుపు నిచారు. 3వసారి నరేంద్రమోదీని ప్రధానమంత్రిగా చేయడంలో మన నల్గొండ పార్లమెంట్ పాత్ర కూడా ఉండాలని అలా ఉండాలంటే నల్గొండ పార్లమెంట్ గెలవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో నల్గొండ పార్లమెంట్ కన్వీనర్ బండారు ప్రసాద్, పోతేపాక సాంబయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి వెనెమోని రాములు, దేవరకొండ అసెంబ్లీ కన్వీనర్ ఎ.టి.కృష్ణ, సోషల్ మీడియా అసెంబ్లీ కన్వీనర్ జల్లా భాస్కర్, ఎలకుర్తి జైపాల్, నల్లగస్సుల వెంకటయ్య, గాయాల రాఘవ,దన్వేక్కర్ శ్రీనివాస్, సాయిగౌడ్, అమృత్, అంజి,శేషాద్రీ, శ్రీకాంత్, సురేష్, బహుదూర్ తదితరులు పాల్గొన్నారు.

## డిండిలో కెటిఆర్‌కు ఘనస్వాగతం

డిండి, ఫిబ్రవరి 25,(ప్రభాతవార్త): బిఆర్ఎస్ కార్యకర్తల అచ్చంపేటలో జరిగే సమావేశానికి రోడ్డు మార్గం ద్వారా వెళుతున్న మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావుకి పార్టీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పలువురు బిఆర్ఎస్ కార్యకర్తలకు కెటిఆర్‌ను కలిసి శాలువాతో సన్మానించారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ గిరమోని శ్రీను,జంతుక రేణయ్య, గుర్రం సురేష్, రషీద్, బాసిత్, మాధవ్ గౌడ్, పీర్ మహమ్మద్, ఈశ్వరయ్య, పురుషోత్తం,మూడవత్ జైపాల్,బాలయ్య తదితరులు పాల్గొన్నారు.





## సర్పంచ్ కుటుంబానికి ఆర్థిక సహాయం



తల్లాడ, ఫిబ్రవరి 25, (ప్రభాతవార్త): ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన వెంగన్నపేట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బండారు ఏడుకొండలు కుటుంబాన్ని ఆదివారం వెంగన్నపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు దివెల రామకృష్ణయ్య, అనుమోలు వెంకటేశ్వరరావులు పరామర్శించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపి, మనో ధైర్యం కల్పించి, కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు రూ. 20 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వీరబాబు బంధుమిత్రులు, వెంగన్నపేట గ్రామ కాంగ్రెస్ నాయకులు, గ్రామ యువజన నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రెస్ అకాడమి చైర్మన్ నియామకం పట్ల హర్షం



సత్తుపల్లి,ఫిబ్రవరి 25,(ప్రభాతవార్త): ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ అధ్యక్షుడు కె. శ్రీనివాసరెడ్డి ప్రెస్ అకాడమి చైర్మన్‌గా నియామకం పట్ల టియుడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షులు, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్‌కె. ఖాదర్‌బాబా ఆదివారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోనే జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించే సత్తా, ఆలోచన కలిగిన వ్యక్తి శ్రీనివాసరెడ్డి అని ఈయనకు ప్రెస్ అకాడమి బాధ్యతలు అప్పగించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ఖాదర్‌బాబా కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రెస్ అకాడమి చైర్మన్ కె. శ్రీనివాసరెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీనివాసరెడ్డి నియమాకం పట్ల హర్షం వ్యక్తం చేసిన వారిలో జర్నలిస్ట్స్ యూనియన్ నాయకులు, సీనియర్ పాత్రికేయులు బివి. రామారావు, ఎండి సైదుద్దీన్,, తడికమళ్ల దేవ, చక్రపు త్రిమూర్తులు, అయ్యప్ప, సతీష్, నిమ్మగడ్డ శ్రీకాంత్, ఎస్‌కె. యాకూబ్‌పాషా, కె. గురవయ్య, రామకృష్ణ, మునీర్, సుఖబోగి రాము, సుధాకర్, కెంపు రాజు, కృష్ణ, చందు, విష్ణు, ఫజల్, మీరా, అరుణ్, ప్రశాంత్ తదితరులున్నారు.

## రిటైర్డు ఆర్టీసీ ఉద్యోగులను ఆదుకోండి

### ఎమ్మెల్యేకి వినతిపత్రం అందజేసిన ఉద్యోగులు



సత్తుపల్లి, ఫిబ్రవరి 25, (ప్రభాతవార్త): సత్తుపల్లి ఆర్టీసీలో విధులు నిర్వహించి రిటైర్డు అయిన ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రిటైర్డు ఆర్టీసీ ఉద్యోగుల సంఘం కార్యదర్శి రవి కుమార్, అధ్యక్షులు ఐఎస్ రెడ్డి, దాస్, రాష్ట్ర కమిటీ నాయకులు గద్దం శ్రీనివాస్‌లు ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారెంటీలు మాకు వర్తింపజేయాలని, మాకు కాంట్రిబ్యూషన్ పెన్షన్ మాత్రమే రూ. 1000 నుండి రూ. 3000 వరకు వస్తుందని వివరించారు. రిటైర్డు ఆర్టీసీ ఉద్యోగులలో కడు బీద వారు ఉన్నారని వారి యందు దయుంచి తెల్ల రేషన్ కార్డులు ఇప్పించాలని కోరడం జరిగింది.

## పేద విద్యార్థులకు ఇతోధిక సహాయం

### యువ సాఫ్ట్‌వేర్ తిరుమలరావు

కామేపల్లి, ఫిబ్రవరి 25 (ప్రభాతవార్త):





కామేపల్లి మండలం ముచ్చర్లకు చెందిన చల్లా తిరుమలరావు సమాజ శ్రేయసు లక్ష్యంగా సేవ చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు.నిరుపేద కుటుంబానికి చెందిన చల్ల సత్యం, కోటమ్మ దంపతుల పెద్ద కుమారుడు చల్ల తిరుమలరావు కష్టపడి చదివి సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా ఉద్యోగ



బాధ్యతలు నిర్వహిస్తున్నారు.తాను ఎదగడమే కాకుండా కొందరినైనా ఉన్నత శిఖరాలకు తీసుకురావాలనే సంకల్పంతో సమాజంలో అట్టడుగువర్గాలలో ఉన్న పేదలకు విద్యార్థులకు తన శక్తికి మించి సాయం చేస్తూ సమాజ శ్రేయసే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు.కరోనా సమయంలో కూడా తెలంగాణ స్టేట్ పోలీస్ ఉమెన్స్ వింగ్‌తో కలిసి సంయుక్తంగా ఎందరో పేదలకు నిత్యావసర సరుకులను అందజేశారు.పేద విద్యార్థులకు అవసరమైన కంప్యూటర్లు, పుస్తకాలు ఇతర ట్యూషన్ ఫీజులు చెల్లిస్తున్నారు.గోవులు మీద ఉన్న మమకారంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలోని గోశాలను సందర్శిస్తూ వాటిని అవసరమైన ఆర్థిక సాయం అందజేస్తున్నారు.వైద్య సేవల నిమిత్తం రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి హైదరాబాద్ పట్టణానికి వస్తున్న పేద రోగులకు నేనున్నానంటూ భరోసా కల్పిస్తూ ప్రభుత్వం ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్య సహాయం అందే విధంగా తోడ్పాటు అందిస్తున్నారు.ఎన్నోసార్లు ఆపదలో ఉన్న వారికి రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు.గత కొన్ని సంవత్సరాల నుంచి చలికాలంలో రోగులకు , పేదలకు దుప్పట్లు సైతం పంపిణీ చేస్తున్నారు.పేద ప్రజలకు తోడ్పాటు అందించడమే జీవిత లక్ష్యం :పేద ప్రజలకు తోడ్పాటు అందించడమే తన జీవిత లక్ష్యమని చల్ల తిరుమలరావు ఆదివారం తెలిపారు.ప్రతి ఒక్కరూ తమకు చేతనైన సహాయం చేయాలని కోరారు.భవిష్యత్తులో మరింత ఉధృతంగా సేవా కార్యక్రమాలను చేపట్టనున్నట్లు ట్రస్ట్ చైర్మన్ చల్లా తిరుమలరావు స్పష్టం చేశారు.

## లక్ష్మీనర్సింహ స్వామి సన్నిధిలో అన్నదానం

తుంగతుర్తి, ఫిబ్రవరి 25 (ప్రభాతవార్త):

అర్వపల్లి లక్ష్మీనర్సింహ స్వామి సన్నిధిలో కళ్యాణమహోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధకిషన్‌రావు ముఖ్యఅతిథిగా హాజరై రూ.51వేల నగదు చెల్లించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తదానంతరం వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జరిగే కళ్యాణ మహోత్సవానికి మావంతు సహకారంగా స్వామి వారి దేవాలయం అభివృద్ధికి అవసరమైన సహాయం అందిస్తామని అన్నారు. అదేవిధంగా నియోజకవర్గ ప్రజలను ఎల్లప్పుడు చల్లగా చూడాలని కోరుకున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ రాజేందర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు బైరబోయిన మహారాజ్, రాగి అనిల్, మోర భిక్షం, వగలగని సుదర్శన్, తల్లద కేదారి శ్రీనివాస్, గుండగాని రాము, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ చైర్మన్‌గా గిరిధర్‌రెడ్డి

తుంగతుర్తి, ఫిబ్రవరి 25 (ప్రభాతవార్త):

తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పదవులకు తీవ్ర పోటీ ఉన్నటు వంటి తరుణంలో ఒక పక్క మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, మరొక పక్క జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చూపెట్టిన నాయకులకు చైర్మన్ పదవులు ఇవ్వడంలో స్థానిక తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్‌కు నల్లేరు మీద నడకలా జరిగింది. తుంగతుర్తి మార్కెట్ చైర్మన్ నూతనకల్ మండలానికి చెందిన ఉద్యమ నాయకుడు మల్లారెడ్డి కుమారుడైన గిరిధర్‌రెడ్డికి జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆశీస్సులతో అవకాశం రావడం జరిగినట్లు విశ్వసనీయ సమాచారం.

## పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ గెలుపు కోసం కృషి చేయండి



నేలకొండపల్లి, ఫిబ్రవరి 25 (ప్రభాతవార్త):

రాభోయే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం యువజన కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేయాలని యువజన కాంగ్రెస్ జాతీయ ఇంచార్జ్ కృష్ణ అలివేరు పిలుపు నిచ్చారు. కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి ఒక్కరికి తప్పక గుర్తింపు లభిస్తుందని ఆయన చెప్పారు. ఆదివారం హైదరాబాద్ లోని గాంధీ భవన్ నందు రాభోయే పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకుని యువజన కాంగ్రెస్ సమావేశం రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేనారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనిని యువజన కాంగ్రెస్ జాతీయ ఇంచార్జ్ కృష్ణ అలివేరు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా భూక్యా శ్రీను నాయక్

కామేపల్లి, ఫిబ్రవరి 25 (ప్రభాతవార్త):



గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా మండల కేంద్రమైన కామేపల్లికి చెందిన భూక్యా శ్రీనునాయక్ నియమితుల య్యారు.భూక్యా శ్రీను నాయక్ విద్యార్థి దశ నుంచే ఏబీవీపీలో చురుకైన నాయకుడిగా పనిచేశారు.ఆయన ఎన్నిక పట్ల బీజేపీ మండల అధ్యక్షులు జర్పుల రామారావు, జిల్లా,రాష్ట్ర నాయకులు పోలూరి రాంచంద్రయ్య, భాగం రంగారావు, జాలే శ్రీనుయాదవ్ తదితరులు ఆదివారం హర్షం వ్యక్తం చేశారు.

## వాతావరణంలో మార్పులతో... మామిడి సాగుకు తిప్పలు...!

### దిగుబడిపై ఆశలు పెట్టుకున్న రైతులు ఆవేదన



కామేపల్లి, ఫిబ్రవరి 25 (ప్రభాతవార్త):

కామేపల్లి మండలంతో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఈ ఏడాది వాతావరణంలో చోటు చేసుకున్న మార్పుల వలన మామిడి తోటలను చీడపీడలు ఆశించాయి.దీంతో ఆశించిన స్థాయిలో దిగుబడి వచ్చే పరిస్థితి కనిపించడం లేదు.ప్రస్తుతం మామిడికి నల్ల నల్లి, ఎర్ర నల్లి, తేనెమంచు పురుగు, తెల్లదోమ, పచ్చదోమ ఆశించాయి.ఫలితంగా పూత పిందెగా మారడం లేదు.తెగుళ్ళ కారణంగా ఎదుగుదల లేకపోవడమే కాక పూతతో పాటు పిందెలు రాలుతున్నాయి.దిగుబడిపై ఆశలు పెట్టుకున్న రైతులు ఆవేదన చెందుతున్నారు.




## -శ్రీవాసవి భవన్ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం



నేలకొండపల్లి, ఫిబ్రవరి 25 (ప్రభాతవార్త):

శ్రీవాసవి భవన్ అభివృద్ధి కోసం చేస్తామన్న మ్యానిఫెస్టోను అమలు చేయాల్సిన బాధ్యత నూతన పాలకవర్గందేనని ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర నాయకులు గెల్లా జగన్‌మోహన్‌రావు, జిల్లా ఆర్యవైశ్య మహాసభ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ నాగబండి శ్రీనివాసరావు, నేలకొండపల్లి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు, జిల్లా అధికార ప్రతినిధి కొత్త రమేష్ వెల్లడించారు. శ్రీవాసవి భవన్ నూతన పాలకవర్గం కమిటీకి వారు శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం నేలకొండపల్లి లోని శ్రీవాసవి భవన్ నందు నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం జరిగింది. ఈ నూతన పాలకవర్గం గౌరవ అధ్యక్షుడు, కోశాధికారి యర్రా నాగేశ్వరరావు, ప్రధాన సలహాదారులుగా అర్వపల్లి కృష్ణమూర్తి, దోసపాటి చంద్రశేఖర్, అధ్యక్షుడు పసుమర్తి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు మాటూరి సుబ్రమణ్యం, ప్రధాన కార్యదర్శి కొప్పు కృష్ణమూర్తి, సహాయ కార్యదర్శి యెందూరి బ్రహ్మం, కార్యవర్గ సభ్యులు ఈగ శ్రీనివాస్, బోనగిరి యుగంధర్, దోసపాటి అచ్యుతరామయ్య, పారేపల్లి గోపాలకృష్ణ, తెల్లాకుల అశోక్, చీకటిమళ్ళ నరేష్ పదవీ ప్రమాణ స్వీకారం చేసారు. ఈ కార్యక్రమం లో మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు వంగవీటి నాగేశ్వరరావు, అప్పన ధనుంజయరావు, కందిమళ్ళ హరిబాబు, రేగూరి హనుమంతరావు, గెల్లా వెంకటరమణగుప్తా తదితరులు పాల్గొన్నారు.

## రంగయ్య ఆశయాల సాధన కోసం ఉద్యమించాలి

నేలకొండపల్లి, ఫిబ్రవరి 25 (ప్రభాతవార్త):



సిపిఎం సీనియర్ నాయకుడు మారుతి రంగయ్య ఆశయాల సాధన కోసం సిపిఎం కార్యకర్తలు ఉద్యమించాలని నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి పిలుపు నిచ్చారు. ఆదివారం గువ్వలగూడెం గ్రామం నందు గ్రామ సిపిఎం కమిటి ఆధ్వర్యంలో సిపిఎం నాయకుడు, అమరజీవి మారుతి రంగయ్య 25వ వర్ధంతి సభ జరిగింది. అమరజీవి రంగయ్య చిత్రపటంకు పలువురు సిపిఎం నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సిపిఎం జండాను ప్రజా నాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నామా లక్ష్మీనారాయణ ఆవిష్కరించారు. అనంతరం, జరిగిన వర్ధంతి సభలో మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి మాట్లాడుతూ రైతు,కూలీల సమస్యల పరిష్కారం కోసం రంగయ్య నిరంతరం పోరాడారని ఆయన చెప్పారు. సిపిఎం పార్టీ పట్ల అంకితభావం, నమ్మకం, విశ్వాసంతో పని చేసిన గొప్ప వ్యక్తి రంగయ్య అని ఆయన కొనియాడారు. అనంతరం, ప్రజా నాణ్యమండలి కళాకారులు ఆట,పాటలతో ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం నాయకులు నూతలపాటి అప్పారావు, మారుతి కొండలరావు, మారుతి సూర్యనారాయణ, అంగడాల వెంకటప్పయ్య, ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి వేముల సదానందం, హస్నగుర్తి తూటికుంట్ల డప్పుదళం కళాకారులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

పెద్దపూర, ఫిబ్రవరి 25 (ప్రభాతవార్త):

జడ్పీహెచ్ఎస్ పెద్దపూరలో 1995–96 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థుల పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. జడ్పీహెచ్ఎస్‌లో నాటి గురువులు కృష్ణారెడ్డి, నర్సిరెడ్డి, సీతారామశర్మ, కర్నాటి వెంకట్‌రెడ్డి, సీతకళ్యాణి, రామ్‌రెడ్డి, కంచర్ల సైదిరెడ్డిలను ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందించారు. విద్యార్థులు ఏడుకొండల్, వెంకట్, శ్రీరాములు, రాము, రవీందర్‌రెడ్డి, శ్రీను, లక్ష్మణ్, సత్యనారాయణ, ఆర్.శ్రీను, జ్యోతి, స్వప్న, మమత,శారద,పూలమ్మ,అరుణ పాల్గొన్నారు.

# ఆయిల్‌ఫెడ్‌లో అడ్డగోలు ఖర్చులు



**అక్కరకు రాని మినరల్‌వాటర్ ప్లాంట్**

**రూ.2,60లక్షలు కృష్ణార్పణం**

**అప్పారావుపేట నుంచి యూనిట్‌ని హైద్రాబాద్‌కి తరలిస్తున్నారు**

అశ్వారావుపేట/దమ్మపేట-ప్రభాతవార్త

తెలంగాణా ఆయిల్‌ఫెడ్‌లో అడ్డగోలు ఖర్చులకు అంతూపంతూ లేదు. ప్రతీదాంట్లోనూ వృధా వృధా. పోయేది రైతు కష్టార్జితమే కదా., పాలకులకు నష్టమేముంది. కొద్దిరోజులుగా ఇందులోని నిర్వాకాలపై ప్రభాతవార్త మాత్రమే "కలమెత్తి పోరు సల్పుతున్న" నేపథ్యం విజ్ఞులైన పాఠకులకు తెలిసిన విషయమే. ఈ పరంపరలో అప్పారావుపేట ఫ్యాక్టరీ క్యాంపస్‌లో సమాఖ్య నెలకొల్పిన "మినరల్ వాటల్ ప్లాంట్" ఎందుకూ పనికిరానిదయింది. దీనివల్ల పైసా ఆదాయం లేకపోగా., రూ.2.60కోట్లు ఎవరు తిన్నట్లు. ఇన్నికోట్లు ఖర్చుపెట్టి వాటర్‌ప్లాంట్ పెడితే., మార్కెటింగ్ చేయగలమా ? బయట గల్లీగల్లీకీ ఇలాంటి ప్లాంట్‌లు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చాయి కదా. విపరీతమైన పోటీ ఉన్నది. ఈ పరిస్థితుల్లో పబ్లిక్‌రంగ సంస్థ ఇలాంటి వ్యాపారాన్ని సమర్థవంతంగా నిర్వహించగలదా అనేది ఆలోచించకుండా., దమ్మపేట మండలం అప్పారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీ ఆవరణలో ప్లాంట్ పెట్టేశారు. ముందూ వెనకా చూడకుండా ఈ నిరర్థక ఎక్స్‌పెండేచర్ రైతు నెత్తిన రుద్దేశారు. మొదట్లో నానా హడావిడి చేశారు. ఇంకేముంది., ఎలాగూ విజయా ఆయిల్స్ మార్కెటింగ్ తో పాటే ఈ మంచినీటి బాటిళ్ళు అమ్మేసి రూ.కోట్ల లాభాలు కూడగడతామని బీరాలు పలికారు. అదేం వర్కవుట్ కాలేదు. 2021 సంవత్సరం చివర్లో ప్లాంట్ నెలకొల్పారు. నాటి ఎండి నిర్మల నేతృత్వంలో ఈ ప్రయత్నం జరిగింది. సరే మంచి చేయాలనే ఈ ప్రణాళిక తీసుకుని ఉండవచ్చు. ఐతే ఫెడరేషన్‌లో ఉన్న సిబ్బంది ఎంతమంది, మనం ఈ వ్యాపారంలో రాణించగలమా లేదా అనేది కూడా చూడలేదనే విమర్శ ఉన్నది. నిముషానికి 60బాటిళ్ళను (లీటర్) తయారుచేయగల అధునాతన మిషనరీ ఇది. దీన్ని రోజూ వాడకపోతే పాడవుతుంది. అందుకని ఇక్కడి సిబ్బంది ఆన్‌చేసి ఆఫ్ చేస్తుంటారు. వీళ్లకి ఇదో అదనపు పని. గడచిన రెండేళ్లకు పైగా ఇలానే బండి నడుపుతున్నారు. ఈ మంచినీటి బాటిళ్ళు కొనే దిక్కులేదు. అందుకని తయారీ ఎలాగూ ఉండదు. ఈసందర్భంగా ఒక ఆసక్తికర విషయాన్ని ప్రస్తావించాలి. తొలుత ఈ యూనిట్‌ని హైద్రాబాద్‌లో పెట్టాలని అనుకున్నట్లు తెలిసింది. ఐతే అప్పారావుపేట ఫ్యాక్టరీ ఆవరణ అయితేనే మంచిదని నిర్ణయించారట. మరి ఇంతదూరంలో బాటిలింగ్ చేసి, దీన్ని రాష్ట్రమంతా మార్కెటింగ్ చేయాలంటే రవాణా ఖర్చుల సంగతేంటనే అంశం కూడా ప్రస్తావనకు వచ్చినప్పుడు, అయితే అయిందని అన్నారని సమాచారం. మరి ఇదే పరిస్థితుల్లో రిఫైనరి ని అశ్వారావుపేటలో పెట్టడానికి ప్రస్తుత యంత్రాంగం ట్రాన్స్‌పోర్ట్ నష్టమని వాదిస్తున్నది. ఆయిల్ ప్రొడక్షన్ దగ్గర ఈ మంచినీళ్ళ యూనిట్ ఎందుకంటూ కొందరు సిబ్బంది ఆనాడు అడ్డుపడ్డా నిర్ణయాలు జరిగిపోయాయి. ఇప్పుడు రూ.2.60లక్షలు పెట్టి స్థాపించిన యూనిట్ ఎందుకూ కొరగాకుండా పడి ఉన్నది. ఇదిలా ఉండగా, ఇప్పుడు మళ్ళీ ఈ మిషనరీని అప్పారావుపేట నుంచి హైద్రాబాద్‌లోని శివరాంపల్లి ఆయిల్‌ప్యాకింగ్ పాయింట్‌కి మార్చేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. దీన్ని అక్కడికి పట్టుకుపోయి ఏం చేస్తారో భవిష్యత్తులో తెలుస్తుంది.

## ఖమ్మం లోక్‌సభ బిజెపి అభ్యర్థిగా డాక్టర్ గోంగూర

**- అభ్యర్థిత్వాన్ని ఖరారు చేస్తూ అధిష్ఠానం ప్రకటన**



ప్రభాతవార్త ఖమ్మం, ఫిబ్రవరి 25: ఖమ్మం లోక్‌సభ బిజెపి అభ్యర్థిగా డాక్టర్ గోంగూర వెంకటేశ్వరరావు (జివి) అభ్యర్థిత్వాన్ని ఖరారు చేస్తూ ఆదివారం అధిష్టానం ప్రకటన విడుదల చేసింది. త్వరలో జరగనున్న పార్లమెంటు స్థానానికి అధిష్ఠానం విడుదల చేసిన తొలి జాబితాలో జివి పేరును ప్రకటించారు. వైద్య సేవల్లో స్వచ్ఛంధ సేవా కార్యక్రమాల్లో ఆయన సేవలను గుర్తిస్తూ తెలంగాణ బిజెపి రాష్ట్ర కమిటీ కేంద్ర నాయకత్వానికి నివేదించిన జాబితా ప్రకారంఖమ్మం లోక్‌సభ స్థానానికి పోటీచేయనున్నారు. డాక్టర్ జివి కి టికెట్ ఖరారు చేస్తు వెలువడిన ప్రకటనపై ఆయన సైనికులు , నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తంచేశారు.

## ప్రజావాణి కార్యక్రమానికి అధికారులు సకాలంలో హాజరుకావాలి

కొత్తగూడెం ప్రభాతవార్త: సోమవారం కలెక్టరేట్ సమావేశపు హాలులో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరు కావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, సమస్యలపై ఫిర్యాదులు అందజేయు ప్రజలు ఉదయం 9:30 గంటలకు ప్రజావాణి కార్యక్రమానికి విచ్చేసి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా దరఖాస్తులు అందజేయాలని కలెక్టర్ సూచించారు.



## లీలా మోహన్ జీవితం పలువురికి ఆదర్శం

**25వ వర్థంతిలో ఖమ్మం నగర మేయర్ పూనుకొల్లు నీరజ**

ఖమ్మం,ఫిబ్రవరి 25, ప్రభాతవార్త ః లీలా మోహన్ జీవితం పలువురికి ఆదర్శమని ఖమ్మం నగర మేయర్ పూనుకొల్లు నీరజ ఆదివారం పేర్కొన్నారు. ఖమ్మం నగరంలోని టేకులపల్లి బైపాస్ రోడ్డులో ఉన్న అన్నం సేవా ఫౌండేషన్ అనాధ శరణాలయంలో దివంగత లీలా మోహన్ 25వ వర్థంతి సీనియర్ పాత్రికేయులు ఆకుతోట ఆదినారాయణ అధ్యక్షతన నిర్వహించారు. తొలుత వర్ధంతికి ముఖ్య అతిధిగా వచ్చిన మేయర్ నీరజ అన్నం ఫౌండేషన్‌లో ఉన్న మానసిక వికలాంగులు, అనాధలకు అన్నదానం చేశారు. ఈసందర్భంగా ఆమె లీలా మోహన్ వర్ధంతిని ఉద్దేశించి మాట్లాడుతూ... లీలమోహన్ పంచాయితీరాజ్ ఇంజనీరింగ్ అసోసియేషన్ మాజీ జిల్లా అధ్యక్షులుగా ఎనలేని సేవ చేశారని మేయర్ తెలిపారు. కార్యక్రమంలో బీఈడి కళాశాల లెక్చరర్ వడపు అరుణకుమారి, అభిప్రయ్, జిల్లా నాయకులు గుద్దేటి రమేష్‌బాబు, రామిశెట్టి విజేత, ముత్యాల కోటేశ్వరరావు, చక్రవర్తి, ఉత్కంఠం శ్రీనివాస్, పానకాలరావు, జీవన్‌రెడ్డి, కొరకొప్పుల రాంబాబు, బిక్కి గోపి, పెరబోయిన తిరుపతిరావు, పులి శ్రీను, వెంకటకృష్ణ, మోత్కూరి శ్రీను, మురళి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లు వెంకటేశ్వర్లుకు నివాళులు అర్పించిన భట్టి విక్రమార్క, తుమ్మల



వైరా, ఫిబ్రవరి25, ప్రభాతవార్త: వైరా మండలం స్నానాల లక్ష్మీపురం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన స్వర్గీయ డాక్టర్ మల్లు వెంకటేశ్వర్లు సంస్మరణ కార్యక్రమం నిర్వహించారు. సంస్మరణ కార్యక్రమానికి డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క, వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు మరో సోదరుడు తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి మల్లు రవి, ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్, కోరం కనకయ్య, మాజీ మంత్రి జె.చిత్తరంజన్‌దాస్ హాజరై స్వర్గాయ డాక్టర్ మల్లు వెంకటేశ్వర్లు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సంతాప కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ స్వర్గీయ డాక్టర్ మల్లు వెంకటేశ్వర్లు ఆయుష్ శాఖలో అడిషనల్ డైరెక్టర్‌గా ఉత్తమ సేవలు అందించారని కొనియాడారు. ఆయన సేవలు మరువలేనివని



అన్నారు. మల్లు వ్యవసాయ క్షేత్రంలో స్వర్గీయ వెంకటేశ్వర్లు జ్ఞాపకార్థంగా మంత్రి తుమ్మల మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు రాందాస్‌నాయక్, కోరం కనకయ్య, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, మాజీ మంత్రి చిత్తరంజన్‌దాస్, ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు బెల్లం నాయక్, పొదిలి హరినాథ్, చెరుకూరి కిరణ్, సీతారాములు, జెడ్పిటిసి నంబూరి కనకదుర్గ, మల్లు రామకృష్ణ, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌ది ఆరుగ్యారెంటీల అబద్దాల పాలన

**- అభివృద్ధి, సంక్షేమం మోదీకే సాధ్యం**

**- దక్షిణాది అయోధ్యకు మహర్దశ మావల్లే**

**- రాష్ట్ర బిజేపీ నాయకులు, కామారెడ్డి బిజేపీ ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి**



మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 25 ః తెలంగాణ రాష్ట్రంలో ఆరు గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధపు పాలన కొనసాగిస్తుందని రాష్ట్ర బీజేపీ నాయకులు, కామారెడ్డి బీజేపీ ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి అన్నారు. ఆయన ఆదివారం బీజేపీ రాష్ట్రపార్టీ తలపెట్టిన సంకల్పయాత్రలో భాగంగా మణుగూరు పట్టణం అంబేద్కర్ సెంటర్‌లో జరిగిన రోడ్‌షోలో పాల్గొని మాట్లా డారు. అభివృద్ధి, సంక్షేమం ఎక్కడ ఉంటే అక్కడ మోదీ పాలన ఉంటుందని అన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాలలో అభివృద్ధి, బీజేపీఏతర పార్టీల పాలన కొనసాగుతున్న రాష్ట్రాల్లో సంక్షేమ పథకాలు కూడా ప్రజలకు చేరువకావడం లేదన్నారు. పాలన పక్కనబెట్టి రద్దయిన నోటు లాంటి పార్టీని పట్టుకొని ఓడిపోయిన ముఖ్యమంత్రిని కూలిపోయిన కాళేశ్వరం ప్రాజెక్టుపై ఆరోపణలు చేసుకుంటూ కాంగ్రెస్ కాలం గడుపుతుందన్నారు. ఆరు గ్యారెంటీలు అప్లికేషన్ల స్థాయిలోనే ఆగిపోయాయని, ఏఒక్క పథకంపై కూడా ఇప్పటివరకు ఇంటింటి సర్వే జరగలేదని కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఖమ్మం, మహబూ బాబాద్ రెండు పార్లమెంటు స్థానాలను గెలిపించి మోదీకి అందించాలని ఆయన పిలుపు నిచ్చారు. తొలుత భద్రాచలం నుంచి ప్రారంభమైన సంకల్ప యాత్ర సారపాక, ఇరవెండి, మొండికుంట, అశ్వాపురం మీదుగా మణుగూరుకు చేరుకుంది. ఈ కార్యక్ర మంలో బీజేపీ నాయకులు మారుతినేని ధర్మారావు, బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, కృష్ణవేణి, రంగా కిరణ్, జంపన సీతారామరాజు, పున్నం భిక్షపతి, ముస్కు శ్రీనివాసరెడ్డి, లింగంపల్లి రమేష్, చిర్రా సరస్వతి, రామకృష్ణ, ముత్యాల వెంకటేశ్వరరావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.